

# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 227 | బుధవారం 13 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## ఏపీలో పదవుల జాతర.. ఆ 31మందికి జాక్ పాట్!

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండో విడత నామినేటెడ్ పదవులను(%చీశీఎఱఅఫ్వస జూశీర్‌ం%) భర్తీ చేసింది. ఈ మేరకు జీవో చేస్తూ జాబితాను విడుదల చేసింది. ఓసీ నుంచి- 6, బీసీ -నుంచి 17, ఎస్సీ నుంచి - 4, ఎస్టీ - 1, మైనార్టీ - 2 లకు చోటు దక్కింది. 31 నామినేటెడ్ పదవుల్లో టీడీపీకి 26 దక్కింది. ఈ జాబితాలో వివిధ కార్పొరేషన్లు, కమిషన్లకు ఛైర్మన్లు, సభ్యుల నియామకాలు ఉన్నాయి. కాగా ఏపీ ప్రభుత్వం ఇప్పటికే 62 నామినేటెడ్ పదవులతో కూడిన ఫస్ట్ లిస్టును రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే.

## ఉద్రిక్తతల మధ్య ఒంటిమిట్ట ఉపఎన్నిక



ఉద్రిక్తతల మధ్య మంగళవారం కడప జిల్లా ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి అన్ని పోలింగ్ కేంద్రాల్లో తిరుగుతూ కొన్నిచోట్ల టీడీపీ ఏజెంట్లను బెదిరించారు. ఈ సమాచారం అందుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని టీడీపీ ఏజెంట్లకు ధైర్యం చెప్పారు. వైసీపీ మూకలకు వార్నింగ్ ఇచ్చారు.

## కలెక్టరేట్‌లోనే లంచాల దందా... ఏసీబీకి చిక్కిన మహిళా ఉద్యోగి



వికారాబాద్ కలెక్టరేట్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఉద్యోగిని
భూమి పత్రాల్లో పేరు మార్పు కోసం రూ.15,000 డిమాండ్
లంచం స్వీకరిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు
బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ
లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ప్రజలకు ఏసీబీ విజ్ఞప్తి

2లో



# ఓరుగల్లు అతలాకుతలం!

భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం..
ఇద్దరి మృతి.. ఇద్దరు గల్లంతు
ఎడతెరిపిలేని వానతో స్తంభించిన జనజీవనం
వరంగల్ నగరంలో ఇంట్లోకి చొచ్చుకొచ్చిన వరద నీటిలో మునిగి ఓ వృద్ధురాలు మృతి
జనగామ పెద్దవాగులో కొట్టుకొచ్చిన మృతదేహం
నేడు, రేపు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు
ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు
హైదరాబాద్‌లో ఉదయం తరగతులు మాత్రమే
ఐటీ ఉద్యోగులకు వర్క్‌ఫ్రంహోం.. హైడ్రా సూచన

ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షంతో ఓరుగల్లు అతలాకుతలమైంది. సోమవారం అర్ధరాత్రి తర్వాత మొదలైన వానతో వరద ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాకపోకలు నిలిచిపోయి.. జనజీవనం స్తంభించింది. ఇళ్లలో నిత్యావసరాలు, సామగ్రి తడిసిపోయాయి. వరంగల్ నగరంలోని కాశికుంట వాంబే కాలనీలో ఇంట్లోకి చొచ్చుకువచ్చిన వరద నీటిలో మునిగి.. పసునూటి బుచ్చమ్మ అనే వృద్ధురాలు మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి మొదలైన కుంభ వృష్టి సుమారు మూడు గంటల పాటు కొనసాగింది. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు చెరువుల్లా మారాయి. వరద అంతకంతకూ పెరిగిపోతుండటంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. అంతా ఇంటి డాబాలపైకి ఎక్కారు. గుడిసెలు, రేకుల ఇళ్లలోని వారు వరద మొదలవగానే ఇళ్లు విడిచి ఎత్తయిన ప్రాంతాలకు వెళ్లిపోయారు. సహాయక చర్యలు చేపట్టిన విపత్తు నిర్వహణ సిబ్బంది వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరద బా?ధితుల కోసం ఐదు చోట్ల శిబిరాలు ఏర్పాటు చేశారు. వరంగల్ రైల్వేస్టేషన్‌లోకి భారీగా వరద చేరి పట్టాలు మునిగిపోయాయి. తర్వాత మెల్లగా వరద తగ్గడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగలేదు. మరోవైపు భారీ వర్షాలతో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు పలు ప్రాంతాల్లో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో చిలుకల వాగు ఉధృతితో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సంగారెడ్డి జిల్లాలో వందల ఎకరాల్లో పంట పొలాలు నీటమునిగాయి.

-మిగతా2లో



# అమరావతి పనులు రికార్డు

## సమయంలో పూర్తి కావాలి: సీఎం చంద్రబాబు

అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష
మొత్తం రూ. 81,317 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ప్రతిపాదన
ఇప్పటికే రూ. 50,552 కోట్ల పనులకు టెండర్లు పూర్తి
సమీక్షకు హాజరైన మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు
భవనాలు, రోడ్లు, వరద నియంత్రణ పనులపై చర్చ

-మిగతా2లో

## కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో ఏపీ కి గుడ్‌న్యూస్



కేంద్ర కేబినెట్ మంగళవారం భేటీ అయ్యింది. ఈ మంత్రివర్గం సమావేశంలో కేంద్రం కీలక నిర?యం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ రంగంలో ఒక ప్రధాన కేంద్రంగా మారబోతోంది. కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త సెమీకండక్టర్ యూనిట్ కేటాయించింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు దేశంలో మరో మూడు సెమీకండక్టర్ యూనిట్‌ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులకు మొత్తం రూ. 4594 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలుస్తోంది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌కు సెమీకండక్టర్లను మంజూరు చేసింది.

2లో



# జల.. భద్రం!

మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు
కార్యాచరణతో అప్రమత్తంగా ఉండండి
ఉద్యోగులకు సెలవులు రద్దు..
అవసరమైతే బడులకు సెలవులివ్వండి
కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాబోయే 72 గంటలపాటు అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముందస్తు కార్యాచరణపై రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచింది: మంత్రి లోకేశ్



పులివెందులలో 30 ఏళ్లలో తొలిసారి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారన్న లోకేశ్
భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని హితవు
ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్

2లో

## ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ...




ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ యూనిట్ కేటాయించిన కేంద్రం
కేంద్ర కేబినెట్ నిర్ణయం ఆమోదం
ఏర్పాటు చేయనున్న దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కంపెనీ
రూ. 468 కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ నిర్మాణం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపిన సీఎం
మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల కోసం చిప్స్ ఉత్పత్తి

2లో

## వైభవం.. రాఘవేంద్రుడి రథోత్సవం



మంత్రాలయం రాఘవేంద్రస్వామి 354వ సప్తరాత్రోత్సవాల్లో ఐదో రోజు అత్యంత ప్రాముఖ్యమైన ఉత్తారాధనలో భాగంగా మంగళవారం మహా రథోత్సవం ఘనంగా సాగింది. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మూల బృందావనానికి విశేష పూజలు చేసి మహా మంగళహారతులు ఇచ్చారు. సర్వాభరణ అలంకృతుడైన ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను సంస్కృత పాఠశాల వరకు ఊరేగించి తిరిగి శ్రీమఠానికి తీసుకువచ్చారు.



# ఓరుగల్లు.. అతలాకుతలం!

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సింగరేణి ఓపెన్ కాస్టుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఇక హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలు నిండిపోవడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. దీనితో హైదరాబాద్ నగరం పరిధిలో మూసీ నదిలో వరద పెరిగింది. ముందుజాగ్రత్తగా ముసారాంబాగ్ బ్రిడ్జిని తాత్కాలికంగా మూసివేశారు. కాగా, వరంగల్ జిల్లాలో భారీ వర్షాలకు ఆకేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఇక్కడి పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పశువుల కాపరి కందికట్ల ఉప్పలయ్య (65) ఆకేరు వరదలో గల్లంతయ్యారు. సంగారెడ్డి జిల్లా యూసుఫపూర్ శివారులోని బ్రిడ్జిని దాటుతుండగా శ్రీనివాస్ అనే వ్యక్తి నీటి ఉధృతిలో కొట్టుకుపోయారు. మరోవైపు జనగామ జిల్లా రఘునాథపల్లి రైల్వే ట్రాక్ సమీపంలోని పెద్దవాగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకువచ్చింది. ఆ మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు.. అతడికి సుమారు 40-45 ఏళ్ల వయసు ఉంటుందని తెలిపారు.

**5 జిల్లాల్లో స్కూళ్లకు సెలవు** భారీ వర్షాల నేపథ్యంలో.. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ, భువనగిరి జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు విద్యాశాఖ బుధ, గురువారాలు సెలవు ప్రకటించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉదయం పూట మాత్రమే పాఠశాలలు నిర్వహించాలని సూచించింది.

**మంచంపై నిద్రపోయి.. అలాగే నీట మునిగి..** భారీ వర్షంతో వరంగల్‌లోని కాశికుంట వాంబే కాలనీలో ఒక్కసారిగా వరద పోటెత్తింది. ఆ వరద ఇంట్లోకి చొచ్చుకురావడంతో మంచంపై నిద్రిస్తున్న మానసిక వికలాంగురాలు పసునూటి బుచ్చమ్మ (80) అలాగే నీట మునిగి మృతిచెందారు. ఆమె కుమారుడు గతంలోనే మరణించడంతో.. కోడలు కళావతి, మనవరాలు కృపతో కలిసి ఉంటున్నారు. ఆమె మృతితో వారు విషాదంలో మునిగిపోయారు.

**నేడు, రేపు అతిభారీ వర్షాలు** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో బుధ, గురు వారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లోని కొన్ని మండలాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ఖమ్మం జిల్లాలోని మధిర, ఎర్రుపాలెం మండలాల్లో అతిభారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో మోస్తరు వానలు పడతాయని తెలిపింది గురువారం ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో కొన్ని మండలాల్లో 20 సెంటీమీటర్లకుపైగా, మిగతా చోట్ల 11-20 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ భారీ వర్షం పడుతుందని పేర్కొంది. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం.. వరంగల్ జిల్లా సంగెంలో అత్యధికంగా 20 సెంటీమీటర్ల వాన పడిందని, సూర్యాపేట జిల్లా నాగారంలో 18.7, తిరుమలగిరిలో 18, వరంగల్ జిల్లా ఖిలావరంగల్‌లో 15.7, సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో 13.2, వర్ధన్నపేటలో 12.8, జనగామ జిల్లా కొడకండ్లలో 12.3, సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెంలో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది.

**వానొస్తే బడి సంద్రమే!** సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులను అధికారులు ట్రాక్టర్‌లో బయటికి తీసుకువస్తున్న దృశ్యమిది. ఇందులో 240మంది విద్యార్థినులు చదువుతున్నారు. సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పాఠశాల చుట్టూ భారీగా నీరు చేరింది. దీనితో అధికారులు సెలవు ప్రకటించి విద్యార్థినులను వారి ఇళ్లకు పంపారు.

**అంబులెన్సు రాలేక.. మంచంలో** భారీ వర్షంతో వరంగల్ జిల్లా సంగెం మండలం ఎల్గూరు రంగంపేట వెళ్లే దారిలోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరింది. గ్రామానికి చెందిన వడ్లకొండ పరమేశ్వర్‌కు మంగళవారం ఉదయం గుండెపోటు వచ్చింది. అంబులెన్సు గ్రామంలోకి వచ్చే పరిస్థితి లేకపోవడంతో.. కుటుంబ సభ్యులు ఆయనను మంచంపై మోసుకుంటూ రైల్వే ట్రాక్ దాటివచ్చి అంబులెన్సులో ఎక్కించారు.

**ఐటీ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోం' ఇవ్వండి**
**కంపెనీలు, ప్రభుత్వానికి హైడ్రా సూచన**
**2 రోజులు వాహనాలు బయటికి తీయొద్దని పిలుపు**

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఐటీ ఉద్యోగులకు ఇంటి నుంచే పనిచేసే (వర్క్ ఫ్రం హోం) అవకాశం కల్పించాలని కంపెనీలను, ప్రభుత్వాన్ని కోరారు.

వరద నీరు, ఇతర కారణాలతో ఏర్పడే ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు ప్రజలు వీలైనంత వరకు రెండు రోజుల పాటు వాహనాలు బయటికి తీయవద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాలవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డీఆర్ఎఫ్ హెల్ప్ లైన్ నంబర్లు 040-29560521, 90001 13667, 91541 70992, జీహెచ్ఎంసీ కాల్ సెంటర్ 040 - 21111111కు కాల్ చేసి సంప్రదించాలని సూచించారు.

# 'సామాజిక సేవ' కార్యక్రమాల్లో ముందుండాలి





## నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపు మున్సిపల్ కార్మికులకు కేపియస్ రెయిన్ కోట్స్ పంపిణీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా స్వఛరేద సంస్థలు ముందుండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రంలో కర్నూలు ప్రగతి సమితి (కేపియస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అధ్వర్యంలో నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులకు కమిషనర్ చేతుల మీదుగా రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇటీవల సంతోష్ నగర్ 1200 ఎంఎం పైప్‌లైన్ మరమ్మత్తులకు గురైన సమయంలో వానని సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు కార్పొరేషన్ సిబ్బంది కష్టపడ్డారన్నారు. తమ సిబ్బంది పనితనాన్ని గుర్తించి కేపియస్ స్వఛరేద సంస్థ కార్మికులకు రెయిన్ కోట్స్ ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్మికుల కష్టానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రొత్సహాన్ని ఇస్తాయన్నారు.

ఇదేవిధంగా ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని, కేపియస్‌కు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. కేపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల నుండి సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా అనేక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

మున్ముందు మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు ముందు ఉంటామని, ఇందుకు అందరి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిఈఈ గిరిరాజ్, నరేష్, ఏఈ జనార్ధన్, కేపియస్ సభ్యులు హరినాథ్ గౌడ్, శ్రీనివాసులు, కార్మిక నాయకులు మనోహర్, వెంకటేశ్వర్లు, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఎన్నికలలో ప్రజాస్వామ్యం ఖుని



**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 12** పులివెందుల ఒట్టిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలలో ప్రజాస్వామ్యం ఖుని అయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల ఒటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో అధికార పార్టీ ఆగడలు బరితెగించి పోలింగ్ బూత్ వైయస్సార్ పార్టీ ఏజెంట్ బయటికి పంపించి అధికార పార్టీ లోపల కూర్చొని రిగ్గింగ్ పాల్పడం సిగ్గుచేటు, పులివెందుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హేమంత్ రెడ్డి ని బయటికి రాకుండా ఇంటి చుట్టూ కాపలా పెట్టి పోలీస్ అధికార పార్టీ కీ వత్తుసు పలుకుతున్నారు. ప్రజలు ఓటు వేయకుండా పోలీస్ అడ్డుకుంటన్నారు మహిళ్లు పోలీస్ కాలుకు పాడి సార్ మమ్మల్ని ఓటు వేపియండి అడుగుతున్నారు. ఓటిమిట్ట ప్రాంతంలో బయట గుండాలు ఊరు చుట్టూ పెట్టి ఓటు ప్రజలు వేయకుండా భయం చూట్టిస్తున్నారు. రాబోయ్ రోజులు ప్రజలు కూటమి ప్రభుత్వనికి సరైన గుణపాఠం చెప్పే రోజులు రానే వస్తాయని అన్నారు.

## మినుము పంట రైతులను వెంటాడుతున్న వరుణదేవుడు



**దొర్నిపాడు ఆగస్టు 12 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని రైతులు ఖరీఫ్ పంట సాగుగా సుమారు 3600ఎకరాల్లో మినపంట సాగు చేశారు సాగు చేసింది మొదలుకొని కోత దశకువచ్చేవరకు మినపంట ఆశ జనకంగా రైతులను ఆనందపరిచింది, గత ఐదు రోజులుగా వర్షం కురుస్తూ రైతులను వరుణ దేవుడు వెంటాడుతున్నాడు పంట కోత దశకు వచ్చింది కోతలు కోస్తాములే అనుకునే సమయానికి కుండపోత వర్షం కురుస్తూ నీట మునగడంతో రైతులు లబోదిబోమంటూ ఆవేదన చెందుతున్నారు, వర్షం వస్తుందని కొందరు రైతులు మిషన్లతో పంట కోయించుకొనిఇండ్లకు చేరకముందే వాన పడటంతో తడిసి ముద్దయినాయి,మరికొందరు రైతులుతడిసిన మినుములను ఆరబెట్టుకోగా మరికొందరు డాక్టర్లలోనే ఉంచారు ,దీంతో మినుములు అరగకపోవడంతో మొలకలు వస్తాయి అనిఆందోళనకు గురవుతున్నారు. దిగుబడి బాగా వచ్చింది పంట చేతికివచ్చిందిలే అనుకుంటే పండిన పంటఅంత వర్షార్పణముకావడంతోపెట్టుబడులు కౌలుకూడా రావని నిరాశలో రైతన్నలు ఉన్నారు ,ప్రభుత్వం పంట నష్ట పరిహారంకోసం ఎదురుచూస్తున్నారు, పంట నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని మండల రైతులుకోరుతున్నారు



## ప్రజల భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నివారణ.

### చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ శకుంతల..



**మహానంది, పల్లె వెలుగు** ప్రజల భాగస్వామ్యంతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యమని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ జి. శకుంతల పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ , సుఖ వ్యాధులు, దిశ యాప్, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని ఆ వ్యాధి సోకిన వారిని అంటరానితనంగా చూడకూడదని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఈ వ్యాధి గురించి సంపూర? అవగాహన కలిగి ఉన్నపుడే రాకుండా నిరోధించుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్న వయసులోనే ఆకర్షణలలో పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గం అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్, ఎలా వ్యాపిస్తుంది, అది సోకకుండా ఇలాగే జాగ్రత్తలు తీసుకోవాలి, సుఖ వ్యాధుల గురించి వివరించారు.మాదకద్రవ్యాలకు చదువుకునే విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ లక్ష్మీదేవి, హెల్త్ అసిస్టెంట్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు. ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయ పురం చెక్పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేని పలువురికి జరిమానా విధించినట్లు తెలిపారు.వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని,ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, హుసేని,వెంకటరమణ, మురళి, రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం



**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 12** నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని డాక్టర్ బిందు మాధవి అన్నారు. హొళగుంద మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల, అంగనవాడి కేంద్రాలతో పాటు మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. అనంతరం డాక్టర్ బిందు మాధవి మాట్లాడుతూ.. చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు. 9757 ముందు విద్యార్థులకు మందులు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల ప్రజలను గజ్జహల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్ రాధా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ చంద్రశేఖర్, హెల్త్ సూపర్వైజర్ కరీం భాషా, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు థ్యాంక్స్: ఎన్టీఆర్




వార్2 మూవీ టికెట్ రేట్లు పెంచుతూ ఏపీ ప్రభుత్వం జీఓ ఇవ్వడంపై హీరో జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌కు థ్యాంక్స్ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తారక్ ధన్యవాదాలు తెలుపుతూ పోస్టు పెట్టారు. "వార్2 విడుదల సందరరేగా కొత్త జీఓను ఆమోదించినందుకు గానూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు నా నా హృదయపూర్వక ధన్యవాదాలు. సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేశ్‌కు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు.

**ఏపీలో 'వార్2' టికెట్ రేట్ల పెంపు ఇలా..** సింగిల్ స్క్రీన్లలో రూ. 75 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్సుల్లో రూ. 100 (జీఎస్టీ సహా) చొప్పున పెంచుకునేందుకు ఏపీ సర్కార్ అనుమతి ఇచ్చింది. అలాగే రేపు రిలీజ్ రోజున ఉదయం 5 గంటలకు స్పెషల్ షోకు టికెట్ల రేట్లను రూ. 500 (జీఎస్టీతో కలిపి)గా నిర?యించింది. ఇక, పెంచిన టికెట్ రేట్లు ఈ నెల 23 వరకు కొనసాగనున్నాయి.

## గిరిజన గూడెంలో మెడికల్ క్యాంప్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 12 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నిమ్మలకుంట చెంచుగూడెంలో మంగళవారం ఆరోగ్య సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందరరేగా గిరిజన పాఠశాలలో 12 మంది విద్యార్థులను గుర్తించి వారికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. గరవేతులను పరీక్షించారు. బ్లడ్ ప్రెషర్, షుగర్, హిమగ్లోబియన్ పరీక్షలను నిర్వహించారు. గిరిజన గూడెంలో గిరిజనులు తాగుతున్న నీటిని పరిశీలించి నీటి శాంపిల్స్ ను తీసుకున్నారు. గూడెంలో నీరు ఎక్కడ నిలువ ఉండకుండా చూసుకోవాలని పరిశుభ్రత పాటించుకోవాలని గిరిజనులకు విద్యార్థులకు వైద్య సిబ్బంది సూచించారు. అందరికీ వివిధ రకాల మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి శృతి, ఆరోగ్య కార్యకర్త మోహన్ నాయక్, ఆశా వర్కర్ సుమలత పాల్గొన్నారు

## సుమయ్య ఆస్రా హాస్పటల్ ను కాపాడండి.

### ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం డి యూనుస్.



**పల్లె వెలుగు నంద్యాల.** సుమయ అస్రా హాస్పిటల్ను కాపాడాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎస్ఎండీ యూనుస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక పత్రిక ప్రకటనలో కోరారు . అనంతపురంలో మైనారిటీ మహిళ పై టిడిపి నేతల దాష్టీకం మా ముస్లిం మైనార్టీలను కాపాడుతానని ఎలక్షన్ లో మాటిచ్చిన చంద్రబాబు నాయుడు మాటలు నిలబెట్టుకోవాలని మా ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శియూనుస్ కోరారు. సాయినగర్ లోని ఆస్రా ఆప్టికల్స్ లో బీభత్సం సృష్టించిన టీడీపీ ఎమ్మెల్యే ప్రసాద్ మనుషులు సిబ్బంది పై దాడి చేసి కోటిన్నర విలువైన షాపింగ్ కాంప్లెక్స్ ఆక్రమణ ఉదయం డీఎస్పీకి ఫిర్యాదు చేసిన యాజమాని సుమయ రాత్రికి దౌర్జన్యం చేసి ఆక్రమించిన టీడీపీ నేతలు, సీసీ కెమెరాలో రికార్డుయిన టీడీపీ నేతల దృశ్యాలు పబ్లిక్ గా దాడులు చేస్తున్నా పట్టించుకోని పోలీస్ యంత్రాంగం షాపింగ్ కాంప్లెక్స్ యాజమాని సుమయ ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం. కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మైనార్టీ కుటుంబాన్ని రక్షణ కల్పించాలని యునుస్ డిమాండ్ చేశారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 12** పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి రవిఅస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారతదేశ భూభాగం నుంచి తరిమికొట్టి,దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (%ూ×ూఖీ%) గా విద్యార్థుల లోకానికి ఏఐఎస్ఎఫ్ ఆగస్టు 12న, ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిరావే దినోత్సవ సందరరేగా నందవరంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఆవిష్కరణ చేస్తున్న మాజీ నాయకులు పంపన్న గౌడ్ ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పంపన్న గౌడ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర వారు మాట్లాడుతూ తొలిరోజుల్లో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపింది. ఆనాటి ఉద్యమాలలో సంఘానికి సంబంధించిన ఎంతో మంది యువకులు దేశం కోసం బలిదానం చేశారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తుంది. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోంది. ఐక్య ఉద్యమాలను నిర్మించి, కలిసి వచ్చే ఇతర సంఘాలతో విద్యార్థుల సమస్యల పట్ల దూసుకుపోతుంది. "చదువుతూ పోరాడు.. పోరాడి సాధించు.." నినాదాలతో విద్యార్థులకు మరింత చేరువ అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను చీల్చిచెండాడుతూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ సమస్యల సాధన కోసం విశేషంగా కృషిచేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కే దక్కింది. రాష్ట్ర, కేంద్ర బడ్జెట్‌లలో విద్యకు ఎక్కువ నిధులు కేటాయించి, విద్య సామాన్యులకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాలకు పలుమార్లు కనువిప్పు కల్గించింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు హాజీ బాబా వలీ, ప్రహ్లాద్, భీమశంకర్, వీరేష్,సూరి, లోకేష్, రవి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీపై స్పందించిన కలెక్టర్ రాజకుమారి గణియా

**పాణ్యం,ఆగస్టు 12, పల్లె వెలుగు** పాణ్యం మండల పరిధిలోని భూపనపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా భూపనపాడు గ్రామంలో డ్రైనేజీ, సిమెంట్ రోడ్లను పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ పాణ్యం మండలం,భూపనపాడు గ్రామంలో డ్రైనేజీ కాలువలు దెబ్బతిని మురికి నీరు అంతా రోడ్లపైకి వస్తుందని రోడ్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు అర్జీ సమర్పించడం జరిగిందన్నారు.దీంతో నేడు భూపానుపాడు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని,ఈ గ్రామంలో డ్రైనేజీ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించి ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆ గ్రామ ప్రజలకు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ లలితా బాయి,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి.






## నూతన జాతీయా విద్యా విధానాన్ని రద్దు చేయాలి. కూటమి ప్రభుత్వంలో ఉన్నత విద్యను కోల్పోతున్న పేద విద్యార్థులు. జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సి. రంగరాజ్. నంద్యాలలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిరావ్ దినోత్సవ వేడుకలు.

**పల్లె వెలుగు నంద్యాల.** అఖిలభారత విద్యార్థి సమాఖ్య 90వ వార్షికోత్సవాల సందర్భంగా నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సెంటర్ నుంచి రామకృష? డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ గారి అధ్యక్షతన జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సి. రంగరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భేగా ఎఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్, మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాసర్ జీ, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ "స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, ఎంతోమంది పోరాటాలతో విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని, దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు కావాలని అందరికీ సమాన హక్కులు, చదువుకోవడానికి అవకాశాలు కావాలని ఎఐఎస్ఎఫ్ పోరాటాలు కొనసాగిస్తుందని నేటితో 89 సంవత్సరాలు ముగించుకొని 90 సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న సందర్భేగా దేశవ్యాప్తంగా ఆవిష్కరణ నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నూతన జాతీయ విద్యా విధానం వలన విద్యా వ్యవస్థ అనేది నాశనం అయ్యే విధంగా ప్రభుత్వం అడుగులేస్తుందనీ, ప్రభుత్వ పాఠశాలలో హిందీ ప్రథమ భాష తీసుకోవాలని చేస్తున్న నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యా విధానం లో సంస్కరణలు కావాలి కానీ, విద్యా వ్యవస్థను నాశనం చేసే విధంగా నిర?యాలు తీసుకోరాదని వారు అన్నారు. దేశంలో మెడికల్ వ్యవస్థ పూర్తిస్థాయిలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అందకుండా ఈ ప్రభుత్వాలు అడుగులేస్తున్నాయని వారు మండిపడ్డారు, తక్షణమే జీవో నెంబర్ 107, 77 రద్దు చేయాలని, పెండింగ్ లో ఉండే స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, కూలడానికి సిద్ధంగా ఉండే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు నూతన భవనాలు నిర్మించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు, కామాటి పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకి ఆర్గనైజేషన్స్ వెళ్లకూడదని తీసుకున్న నిర?యాన్ని వెనక్కి తీసుకోకపోతే నారా లోకేష్ ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఎఐఎస్ఎఫ్ మాజీ నాయకులు రామ సుబ్బయ్య, బెనహరు, పులికొండ కన్న, భార్గవ్, శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి గారు, ఉదయ్ గారు, నాయకులు శశిధర్ రెడ్డి, చందు, చంద్రశేఖర నాయక్, గోపి, ప్రదీప్, షాషా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కలుషిత ఆహారం వల్ల నులిపురుగుల వ్యాప్తి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 12:** అపరిశుభ్రమైన కలుషిత ఆహారం వల్ల నులిపురుగులు వ్యాప్తి చెందుతాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భేగా బండి ఆత్మకూరు నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. బండి ఆత్మకూరు ఆదిత్య కేంద్రం పరిధిలో ఉన్న బిళ్ళలాపురం గ్రామంలో వైద్యాధికారి భావన రెడ్డి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. నారాయణపురం ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలలో వైద్యాధికారులు దినేష్, హేమంత్ సమీరా లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. వైద్యాధికారులతోపాటు ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 7856 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా 6,882 మందికి విద్యార్థిని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఇక్కడ 96% మందికి మాత్రమే పంపిణీ చేయగా ఆదర్శ పాఠశాలలో 670 మందికి మాత్రలను పంపిణీ చేయలేదు. వర్షం కారణంగా ఈ ప్రాంతంలో నీరు రావడంతో పాఠశాలకు సెలవులు ప్రకటించమని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశించారు. ఈ కారణంగా మాత్రలు పంపిణీ చేయలేదని ఈనెల 20వ తేదీన పాఠశాలలో మాత్రలను పంపిణీ చేస్తారని తెలుస్తోంది. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3,865 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా 3591 మందికి మాత్రలను పంపిణీ చేశారు. 93% ఇక్కడ పంపిణీ జరిగిందని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. నులి పురుగుల నివారణకు ముందు జాగ్రత్తలు చేపట్టాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. నులిపురుగులు అనేవి పేగుల్లేని పోషకాలతో అభివృద్ధి చెందే పరాన్న జీవులు. వీటితో అస్కారియా సిస్ అనే వ్యాధి వస్తుంది. ఫలితంగా పిల్లలలో వచ్చే రక్తహీనత పోషకాహార లోపం కడుపు నొప్పి విరేచనాలు బరువు తగ్గడం తదితరు ఆరోగ్య సమస్యలు వస్తాయి. అపరిశుభ్రత కలుషితమైన ఆహారం వలన నులిపురుగుల వ్యాప్తి చెందుతాయి. నులి పురుగులు పోవాలంటే పరిశుభ్రత పాటించాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఆహారం తీసుకునే ముందు మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తాగునీరు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకూడదు. మరుగుదొడ్లనే వాడాల్సి ఉంటుంది. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పిల్లలకు పరిశుభ్రత అలవాట్లను నేర్పిస్తే నులిపురుగులను నివారించుకోవచ్చునని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.



## నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం.

### వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యకరంగా ఉంటారని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భేగా మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ..1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలన్నారు. ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన అనంతరం చేతులు, కాళ్లు సబ్బుతో కడుక్కోవడం, మంచి ఆహారం తీసుకోవడం, పండ్లు, ఆహార పదార్థాలపై మూతలు ఉంచడం వంటి జాగ్రత్తలు పాటిస్తే నులి పురుగుల వ్యాప్తిని నియంత్రించవచ్చు తెలియజేశారు.నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ లక్ష్మీదేవి, హెల్త్ అసిస్టెంట్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలకకి ప్రధాన ఆర్థిక వనరైన పన్నుల వసూళ్లలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?తో కలిసి రెవెన్యూ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భేగా కమిషనర్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సర ముగిసే నాటికి బకాయిలు ఉన్న ఆస్తి పన్నులను వెంటనే వసూలు చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించిన సంబంధిత వారిపై చర్యలు తప్పవన్నారు. మొండి బకాయిల జాబితా అధికంగా ఉన్న అధికారులు, అడ్మిన్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అడ్మిన్లు సహచర కార్యదర్శులతో కలిసి ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారంగా ఆస్తి పన్నులను క్రమబద్ధీకరించాలని, జాప్యం చేయోద్దని పేర్కొన్నారు. అదనపు కమిషనర్ ఆర్జీవి కృష? మాట్లాడుతూ.. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల మొండి బకాయిలను వెంటనే రాబట్టాలని, మొండిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ స్పందన రాకపోతే చట్టప్రకారం నడుచుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఆర్వో వాజిద్, ఆర్ఐ జిఎం శ్రీకాంత్, తిప్పన్న, సుహైల్, రాజు, శివశంకర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఈ సి క్యాంపియన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి,ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల మండలం. కొత్తపల్లి గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ప్రసాద్ రెడ్డి హెడ్ మాస్టర్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెచ్ఐవి/ఎయిడ్స్ , సుఖ వ్యాధుల పట్ల మరియు డ్రగ్ డి-ఆడిక్షన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ వర్కర్ శకుంతల బాయి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చుని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు అన్నారు . హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా,హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఆర్ టి కేంద్రాలు, లింక్ ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ఎయిడ్స్ చట్టం - 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు మరియు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధుర వాణి, మల్లారెడ్డి, టీచర్స్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బొమ్మల సత్రం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది .
కేంద్రంలోని ఈసీని కలవడానికి వెళుతున్న
అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే
లోక్ సభ ప్రతిపక్ష నేత
రాహుల్ గాంధీ ని,
వాయినాడు ఎంపీ
ప్రియాంక గాంధీ ని మరియు పలువురు ఇండియా కూటమి ఎంపీలను, డిల్లీలో పోలీసులు అదుపులోనికి తీసుకోవటాన్ని నిరసిస్తూ బొమ్మల సత్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్టీ శ్రేణులు అందరూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతల అక్రమ అరెస్టును ఖండిస్తు,ఎన్నికల కమిషన్ తప్పులను నిలదీస్తుంటే వారిని అరెస్టు చేస్తారా ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకున్న బీజేపీ ఇప్పుడు ఎన్నికల కమిషన్ను తన అధికారం కోసం వాడుకుంటోంది అన్నారు.రామ రాజ్యం అంటే దొంగ ఓట్లతో దొడ్డిదారిన అధికారంలోకి రావడమా బీజేపీ వారు నిజంగా రామ భక్తులైతే ఎన్నికల కమిషన్ ద్వారా ఓటర్ల జాబితాను బయటపెట్టాలి ప్రజా తీర్పును దొంగిలించి బీజేపీ దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిందని,ఆధారాలతో సహా బయటపెడితే బీజేపీ తట్టుకోలేకపోతుందని అన్నారు.రాహుల్ గాంధీకి యావత్ దేశం అండగా ఉంటుందని ఈ సందర్భేగా నాయకులు మాట్లాడారు . ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, నంద్యాల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దాసరి చింతలయ్య, శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ జజర రవిబాబు, జిల్లా సెక్రెటరీ చాబోలి సలాం, ఆనందరావు, సీనియర్ మైనార్టీ నాయకులు అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు



### నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్
### సమీప ప్రాంతాల్లో నీటి వనరులపై అధ్వయనం చేయాలి
### తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారంపై సమీక్ష

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, రాబోయే మూడు దశాబ్దాల పాటు ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా, జలవనరుల శాఖల అధికారులతో పాటు నగరపాలక ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగర సమీప ప్రాంతాల్లో ఉన్న నీటి ప్రాజెక్టులు, నదులు, రిజర్వాయర్లకు సంబంధించి నీటి వనరులపై చర్చించారు. ఈ సందర్భేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధి రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో రాబోయే మూడు దశాబ్దాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ 2.0 లో భాగంగా మున్సిపల్, ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, జలవనరుల శాఖలతో అధికారులతో సమన్వయ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా మూడు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తుంగభద్ర నది, హంద్రీ నది, గోరుకల్లు రిజర్వాయర్లపై

ప్రాజెక్టుల నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని కమిషనర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య సాంకేతిక శాఖ ఆర్.రాంమోహన్ రెడ్డి , జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ డిఎస్ఈ వి.అమల, పి.డబ్లు. ఎన్.ప్రసాద్ రావు, మున్సిపల్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు గిరిరాజ్, నరేష్, క్రిష?లత, ఏఈ జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" పై పోటీలు

**-రాష్ట్రంలోని 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు**

**-79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13,14తేదీలలో నిర్వహణకు ఏర్పాట్లు**

**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

అమరావతి. ఆగస్ట్ 12 .పల్లె వెలుగు :భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాస రచన, వక్త ృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఏపీ ఉర్దూ అకాడమీ నేత ృత్వంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14 వ తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివ ృద్ధి చేయడానికి మైనారిటీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, వక్త ృత్వ పోటీల నిర్వహణతో భాష అభివ ృద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేఛ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాలను అందించాయన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్ర పై వ్యాసరచన, వక్త ృత్వపోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.



## కొత్తూరు దేవస్థానం కు నూతన ధర్మకర్తల మండలి నియామకమునకు నోటిఫికేషన్ విడుదల






పాణ్యం, ఆగస్టు 12, పల్లె వెలుగు: పాణ్యం మండల పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం కు నూతన ధర్మకర్తల మండలి నియామకమునకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామక ృష? మంగళవారం నాడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం %+ూ.=ు చీూ%: 861 ని అనుసరించి కమిషనర్ దేవాదాయ శాఖ %జూజు%- 12026(32)/8/2025 మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆసక్తి గలవారు ఈరోజు నుండి ధర్మకర్తగా నియామకము సంబంధించి 20 రోజుల లోపు దరఖాస్తులను పని వేళలో దేవస్థానం కార్యాలయం నందు అందజేయవలసినదిగా ఈవో తెలిపారు.

# నంద్యాల పట్టణ కేంద్రంలోని నేషనల్ డిగ్రీ కళాశాల నందు అమ్మాయిలకు ఆత్మరక్షణ కొరకు సెల్ఫ్‌డిఫెన్స్ ప్రోగ్రామ్ ఏర్పాటు.



**ముఖ్య అతిథిగా హాజరైన ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్.**

**ప్రతి ఒక్క మహిళ తమ సెల్ ఫోన్లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని సూచన.**

పల్లె వెలుగు నంద్యాల. మహిళలలో ఆత్మస్థైర్యం నింపడంతో పాటు అపాయం ఎదురైనప్పుడు స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల నేషనల్ జూనియర్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ " నందు అమ్మాయిలకు ఆత్మరక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సుమారు 260 మంది విద్యార్థినిలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలకు జీవితంలో ఏదైనా సాధించాలి అనుకుంటే తమలో తాము సెల్ఫ్ ఇంట్రెస్ట్ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారిలో ప్రేరణ కల్పించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించిన శక్తి ఆప్ ను ప్రతి ఒక్క మహిళ తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని ఆపద సమయంలో ఈ యాప్ ద్వారా పోలీసుల నుండి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు. అంతేకాక ఏదైనా అపాయం ఎదురైనప్పుడు మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలో శక్తి టీం బ ృందం వారు సెల్ఫ్‌డిఫెన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని మహిళలు తమ భద్రతకు సంబంధించిన అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని,అపాయం ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కొనేలా మానసికంగా శారీరకంగా సమాయత్తం కావాలని పలు సూచనలు చేశారు.నంద్యాల మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ స్కూళ్లలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళలలో ఆత్మస్థైర్యం నింపడం కొరకు మరియు తమ్మును తాము ఆపద సమయంలో రక్షించుకునేందుకు స్వీయ రక్షణ పద్ధతులపై శిక్షణ పొందిన పోలీసు సిబ్బంది ద్వారా సెల్ఫ్‌డిఫెన్స్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి తో పాటు నేషనల్ కాలేజ్ చైర్మన్ డా.ఇంతియాజ్ అహ్మద్ , ప్రిన్సిపాల్ వేణు గోపాల్ , మరియు మహిళ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలి.

**విచక్షణారహితంగా యూరియా, ఎరువులు వాడరాదు.**



మహానంది, పల్లె వెలుగు రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలని, విచక్షణ రహితంగా యూరియా ఎరువుల వాడరాదని నంద్యాల ఏ డి ఏ చెన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం నందిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏ డి ఏ చెన్నయ్య మాట్లాడుతూ.. రైతులు వరి పంటలో ఖర్చు తగ్గించుకొని నికర ఆదాయం పెంచుకోవాలని తెలియజేశారు. రైతులు ప్రక ృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలని తద్వారా మానవాళి ఆరోగ్యాన్ని మరియు పర్యావరణ కాలుష్యాన్ని కాపాడుకోవచ్చునని తెలియజేశారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుట ద్వారా వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. రైతులు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి రసాయనకి ఎరువుల వాడకం తగ్గించాలని తెలియజేశారు.వరి పంటలో గంధము కలిగి ఉన్న ఎరువులను అధికముగా వాడరాదన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రైతులు నేషనల్ పెస్ట్ సర్వేలెన్స్ సిస్టమ్( %ఖీూూ ూూూ%) వెంటనే ప్లే స్టోర్ ద్వారా తమ మొబైల్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని, ఈ యాప్ ద్వారా పురుగులు, తెగుళ్లు రైతే స్వయంగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.రైతులు యూరియాకి బదులుగా నానో యూరియా,జీవన ఎరువులను వాడుట ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించి సమస్యలు ఉంటే వెంటనే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్సీ ఏఓ వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి ,వెంకటేశ్వర్లు గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, గ్రామ పశు వైద్యాధికారి నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు లో కుంగిపోయిన రోడ్డును పరిశీలించిన సిపిఎం పార్టీ నాయకులు



ఆదోని రూరల్ పల్లె వెలుగు ఆగస్టు 12 ఆలూరు రోడ్డు నుండి పత్తికొండ రోడ్డు వరకు నిర్మాణం జరుగుతున్న ఆదోని బైపాస్ రోడ్ జగన్నన్న కాలనీ కి వెళ్లే దారిలో నాణ్యత సరిగా లేక రోడ్డు మొత్తం కుంగి పోయిందని, దీనికి ప్రధాన బాధ్యత హైవే అథారిటీ అధికారులదే అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ నాయకులు కుంగిన రోడ్డును పరిశీలించారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాక ృష? కే వెంకటేశులు, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ గోపాల్ పట్టణ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం పదిలం.



రుద్రవరం. పల్లె వెలుగు: చిన్నపిల్లలలో నులిపురుగుల నివారణతో వారి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమరనాథ్ రెడ్డి, డాక్టర్ నాగశ్రీజా రెడ్డి, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణి, నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాబు తెలిపారు. మంగళవారం ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు తినిపించారు. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 28 35 మంది చిన్నారులకు, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4315 మంది చిన్నారులకు, నరసాపురం ఆరోగ్య కేంద్రం పరిధిలో 1628విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నులిపురుగు నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ, విద్యార్థులు వేలికున్నటువంటి గోర్లను పెరగకుండా శుభ్రంగా కత్తిరించుకోవాలని సూచించారు. భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవాలని మలమూత్ర విసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకోనిపక్షమున రక్తహీనత, మతిమరుపు లాంటి లక్షణాలు వస్తాయన్నారు. తినే ఆహార పదార్థముల పై మూతలను ఉంచాలని, రోడ్డ వెంట అపరిశు భ్రమైన పదార్థాలు తినకూడదని వివరించారు. కనుక ఆల్బెండ జోల్ మాత్రలు వేసుకోవడం వలన రక్తహీనత ను నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బ ృందం, అంగన్వాడి టీచర్లు ఆయాలు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**ఏ డిఏ ఆంజనేయ**



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 12 : రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటలను కాపాడుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ రైతులకు సూచించారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం కాకనూరు గ్రామాలలో అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను నంద్యాల ఏ డి ఏ ఆంజనేయ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలో సత్య రక్షణ చర్యలు చేపట్టాలని వర్షపు నీటిని పొలం నుండి కాలువల ద్వారా వెంటనే తీసివేయాలని అన్నారు. ఎకరాకు 20 కేజీలు యూరియా 20 కేజీల పొటాషియం లేదా 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19- 19-19 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పొటాషి చెరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని అన్నారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులకు తెగులు వ్యాపించే అవకాశం ఉన్నందున దీని నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండ జిమ్ లీటర్ నీటిలో పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సాయి హిమబిందు, రామక ృష? ఆర్ యశోద, పలువు రైతులు పాల్గొన్నారు

# భూ సర్వే తిరిగి ప్రారంభం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 12 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో భూ సర్వే తిరిగి ప్రారంభమైందని డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి రవీంద్ర పాలు తెలిపారు. బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ నాగప్రసాద్ విలేజ్ సర్వేయర్లతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. గతంలో సింగవరం గ్రామంలో వివిధ కారణాలతో ఆగిన భూ రీ సర్వే తిరిగి ప్రారంభమైందని అన్నారు. ఈ సందర్భంగా డిఐఎస్ రవీంద్ర మాట్లాడుతూ ఫేస్ టు కింద సింగవరం గ్రామంలో ఆగిన రిసర్వే పనులను ప్రారంభించామని మరో 700 ఎకరాలకు సంబంధించిన జిటి పనులను మరో 10 రోజుల లోపు పూర్తి చేస్తామని అన్నారు. ఇందుకోసం ఆరుగురు విలేజ్ సర్వేలను మూడు గ్రూపులుగా విభజించి సర్వే పనులను చేస్తున్నట్లుగా తెలిపారు. సింగవరం గ్రామంలో ఈ సర్వే భూముల యజమానులు స్థానిక అధికారులను కలిసి సర్వే జరిగేలా చేసుకోవాలని అన్నారు మండలంలో ఇంకా పెండింగ్ లో ఉన్న జాయింట్ ఎల్పీఎంలను త్వరగా పూర్తిచేయాలని విలేజ్ సర్వేలకు సూచించారు రైతులకు ఇబ్బంది కలిగించకుండా సర్వే పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్లు అక్రమ్, సురేంద్ర, జోష? , శ్రీధర్, సంజీవ, అనూష, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## పికప్ ఆనకట్ట వద్ద కేసీ చైర్మన్ బన్నూరు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 12: కర్నూలు కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు పికప్ ఆనకట్టను సందర్శించారు. కేసీ కాలువలో నీటి సామర్థ్యం పెరగడంతో మద్దిలేటి వాగు వద్ద షట్టర్లను అధికారులు ఎత్తివేశారు దీంతో నీరు ఉధ ృతంగా ప్రవహించడంతో ఏ కోడూరు పార్నపల్లి బండి ఆత్మకూరు ప్రాంతాలలో రైతుల వేసిన వరి పంటలు నీటి మునిగిపోయాయి. రైతుల విజ్ఞప్తి మేరకు కేసీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి సంత జూటూరుకు చేరుకున్నారు. పికప్ ఆనకట్ట వద్ద కేసీ కాల్వకు నీరు వెళ్లకుండా చేశారు. కుందూ నదికి నీటి ఉధ ృతిని తగ్గించడం జరిగిందని కేసీ కెనాల్ డి ఈ రవికుమార్ తెలిపారు. బన్నూరు రామలింగారెడ్డి వెంట బండి ఆత్మకూరు ఏ కోడూరు పార్నపల్లి గ్రామాలకు చెందిన రైతులతో పాటు టిడిపి కన్వీనర్ క ృష?రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్




ఆదోని అర్బన్ పల్లె వెలుగు.... పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ గారు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను, రికార్డుల గదిని, ఫిర్యాదుల విభాగంను పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలిసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. పెద్ద తుంబళం ఎస్సై మహేష్ కుమార్ , పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పంటల నమోదుచేయించుకోండి ప్రభుత్వ ఆర్థిక సాయం పొందండి

## మండల వ్యవసాయ అధికారిని ప్రమీల



**దొర్నిపాడు ఆగస్టు 12 పలివెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోనిఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులు వారు వారు సాగుచేసిన పంటలు వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసి పంట బీమా పొందేందుకు పంట నమోదు చేయించుకొని ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం పొందాలని మండల వ్యవసాయ అధికారిప్రమీల అన్నారు ,ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ దొర్నిపాడు మండలంలోని రైతులు వారు సాగు చేసిన పంటలవివరాలను సంబంధిత వ్యవసాయకార్యాలయంలో తెలియజేసి త్వరగా పంట నమోదుచేయించుకోవాలని ఆమె అన్నారు, ఇంతవరకు కొంతమంది రైతులు మాత్రమే పంట నమోదు చేయించుకున్నారని మిగతా రైతులు కూడా చేయించుకోవాలని ఆమె అన్నారు,వ్యవసాయ పంట బీమా నమోదు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం నందు గత సంవత్సరం ఖరీఫ్లో పంట బీమా చేసుకున్నా వాళ్లకు ఇప్పుడు డబ్బులు అకౌంట్ లో పడుతున్నాయన్నారు అలాగే ఈ సంవత్సరం కూడా పంట బీమా నమోదు కార్యక్రమము జరుగుతున్నది కావున రైతులందరూ ఈ సమాచారాన్ని తెలుసుకొని మీ యొక్క వ్యవసాయ భూముల్లో వేసిన ఖరీఫ్ పంటకు సంబంధించి పంట బీమా పథకాన్ని ఆన్లైన్ చేసుకోవలసినదిగా కోరారు

# యూరియా లేఖ రోడ్డెక్కిన అన్నదాత

### అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో.

### తాసిల్దార్ రజనీకాంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన రైతులు.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 12** సకాలంలో ప్రతి ఒక్క రైతుకి యూరియా అందించడం కౌతాళం మండలంలోని అన్ని గ్రామాల రైతులకు యూరియా లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ చాలామంది ప్రజలకు రాలేదు. రైతులు అన్నదాత సుఖీభవ గురించి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. వ్యవసాయ అధికారికి ఫోన్ చేయగా ఆఫీసులో కూర్చునేవారు ఎవరూ లేరని యూరియా పనిమీద ఉన్నామని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. కావున ప్రజలకు అందుబాటులో లేని వ్యవసాయ అధికారి శేషాద్రి ని విధుల నుండితొలగించాలని కోరుచున్నాము. ప్రజలకు అన్నదాత సుఖీభవ వచ్చేలా మరియు సకాలంలో యూరియా అందించాలన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలోజగదీష్ కాదరాబాషా,వీరేష్,గోవిందప్ప, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమ..




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా వారి ఆదేశాల మేరకు మంగళవారం గడివేముల ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్ నందు గడివేముల ఎస్ఐ సి సి నాగార్జున రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించరు. ఆయన మాట్లాడతు డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు.. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివ ృద్ధికి తద్వారా దేశ అభివ ృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివ ృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించవలసిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ స్కూల్ అధ్యాపకులు ఎస్సై నాగార్జున రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోండి

### ఇస్వి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసినకర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఆదోని తాలూకా పరిధిలోని ఇస్వి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐ పి యస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని,

శాంతిభద్రతల పరిరక్షణకు,నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా ఎస్పీ తో పాటు ఆదోని డిఎస్పీ హేమలత,ఆదోని రూరల్ సిఐ నల్లప్ప, పోలీసు సిబ్బంది ఉన్నారు



## మహానందిలో న్యాయమూర్తి కుటుంబ సభ్యుల పూజలు



**మహానంది, పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో మంగళవారం రాత్రి ఇద్దరు న్యాయమూర్తి కుటుంబ సభ్యులు గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు అభిషేకాలు, కుంకుమార్చనల పూజలు నిర్వహించుకున్నారు. వైజాగ్ లోని ట్రైబ్యునల్ వ్యాట్ ఛైర్మన్, జిల్లా జడ్జీ ఆలపాటి గిరిధర్, గాజువాక జిల్లా న్యాయమూర్తి ఎంవీ శేషమ్మలు కుటుంబ సభ్యులు దైవదర్శనార్థమై వచ్చారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం అలంకార మండపంలో వారిని సత్కరించగా, వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# బిఎస్ఎన్ఎల్ ఉచిత 4 జి సిమ్ మెగా మేళా .

### రమేష్, జనరల్ మేనేజర్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా పరిధిలోని అన్ని బిఎస్ఎన్ఎల్ ఆగస్టు 14వ తేదీ ఉచిత 4 జి సిమ్ మెగా మేళా నిర్వహిస్తామని కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కర్నూలు , నంద్యాల జిల్లాలోని అన్ని మొబైల్ టవర్లను 4 జి టవర్లుగా మార్చామని తెలుపుతూ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న ఈ ఆగస్టు నెలలో బిఎస్ఎన్ఎల్ ఫ్రీడం ప్లాన్ ను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ ఆఫర్ కింద కేవలం రూ.1కే , 30 రోజులు పాటు ప్రతిరోజు 2 జిబి డేటా, అపరిమితమైన కాల్స్ మరియు 100 ఎస్ ఎం ఎస్ లు పొందవచ్చని తెలిపారు. ఇతర ఆపరేటర్ నుండి బిఎస్ఎన్ఎల్ కు పోర్ట్ అయిన వారికి కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, ఈ ఆఫర్ ఆగస్టు 31వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. కావున వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ ఆఫీసులను, సేవా కేంద్రము లను లేదా రిటైలర్ ను సందర్శించి ఈ ఉచిత ఆఫర్ను పొందగలరని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల హక్కులపై విషం చిమ్మిన చీకటి జీవో ను రద్దు చేయాలి....

### వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 14 న ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం..




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 12** కార్పొరేట్ విద్యాసంస్థల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన చీకటి జీవోను తక్షణమే రద్దు చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, పిడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర బాబు, పి డి ఎస్ యు రవి,ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు ఖాదర్,ఎన్.ఎస్.యు.ఐ తాలూకా అధ్యక్షులు రంగస్వామి డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో కేవిపిఎస్ కార్యాలయం లో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హక్కులను హరించేలా ప్రభుత్వ పాఠశాలల్లోకీ, జూనియర్ కళాశాలల్లోకి విద్యార్థి సంఘాలు ప్రవేశించకుండా నిషేదిస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం ఆగస్టు 1వ తేదీన విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని అన్నారు. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అనగదొక్కే చర్య అని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో నెంబర్ 18,19 రద్దు చేయాలని. అదేవిదంగా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరసింహ రెడ్డి,ఇమ్రాన్, రాజు, జనార్దన్, మొదలైన వారు పాల్గొన్నారు.

## పులివెందుల మండల వాసులకు స్వాతంత్రం వచ్చింది

### టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు గుర్రప్ప



**జమ్మలమడుగు ఆగస్టు 10 పల్లె వెలుగు** గత 40 సంవత్సరాలుగా పులివెందుల మండల ఓటర్లకు నిజమైన జడ్పిటిసి ఉప ఎన్నికల ద్వారా స్వాతంత్ర్యం వచ్చింది. అని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ అన్నారు. బిర్రు గుర్రప్ప మాట్లాడుతూ, 1984 లో పులివెందుల మండల ఓటర్లు స్వేఛగా ఓటు వేశారు, అప్పుడు టీడీపీ ఎంపీ డి.ఎన్. రెడ్డి గెలిచారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 40 సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి, వైయస్. జగన్ మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో పులివెందుల మండల ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకోకుండా ద్వార్జన్యం చేసి, రిగ్గింగ్ చేయడం ద్వారా గెలుస్తువచ్చారు. కనుక నిన్న జరిగిన పులివెందుల మండల ఓటర్లకు ఎవరి ఓటు వారు వేసే స్వేఛ వచ్చింది కాబట్టి, పులివెందుల ఎన్డీఏ కూటమి జడ్పిటిసి అభ్యర్థి, మారెడ్డి లతా రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారు అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు

# రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులందరికీ యూరియా సరఫరా చేయండి.

### బ్లాక్ మార్కెట్ ను అరికట్టండి.

### యూరియా పంపిణీలో జరుగు అక్రమాలను అరికట్టండి.

### ఏ ఓ సుమతి కివినతిపత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు.



**రుద్రవరం. పల్లె వెలుగు:** రుద్రవరం మండలంలో వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నందువల్ల , రైతాంగానికి కలుపు నివారణ కోసం గడ్డి మందుతో పాటు యూరియా కలుపుకొని చల్లటానికి అవసరమైన యూరియా మందులు ప్రభుత్వ రైతు సేవా కేంద్రాల్లో మరియు సొసైటీలో దొరకడం లేదు. ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద అరకొరదొరికినా వ్యాపారస్తులు రూ 265 కు అమ్మాల్సిన యూరియాను రూ 450 నుండి రూ500 రూపాయల వరకు అమ్ముతున్నారు. అంతేకాకుండా దుబ్బు గుళికలు, జింకు మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులను కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నారు. ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. అందువల్ల మండల వ్యవసాయ అధికారి సుమతి వెంటనే జోక్యం చేసుకొని రుద్రవరం మండలానికి అవసరమైన యూరియాను వెంటనే అన్ని రైతు సేవా కేంద్రాలకు మరియు సొసైటీలకు సరఫరా చేసి, రైతులందరికీ సబ్సిడీ ధరకే యూరియాను ఇవ్వాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రుద్రవరం మండల కమిటీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామ చంద్రుడు, సంఘం మండల అధ్యక్షుడు గురెడ్డి, సహాయ కార్యదర్శి నరేష్, రైతులు నర్సింహారెడ్డి, నారాయణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ మాట్లాడుతూ రుద్రవరం మండలంలో మొత్తం 43500 ఎకరాల వరకు వ్యవసాయ భూమి సాగు అవుతుండగా, వరి నాట్లు సుమారు 20 వేల ఎకరాలవరకు ఈ నెలలో నాటడం ముమ్మురంగా సాగుతున్నది. వరి నాటిన మూడు రోజులేలోపు రైతులందరూ కలుపు నివారణ కోసం అని ప్రిట్టిల్లా క్లోర్ అనే రసాయనిక మందుతో యూరియా కలిపి చల్లుతారు. ప్రభుత్వం వారు ఇప్పటివరకు రుద్రవరం మండలంలో 16 రైతు సేవా కేంద్రాలు ఉంటే కేవలం 7 రైతుసేవా కేంద్రాల్లో మాత్రమే అరకొర యూరియా సరఫరా చేస్తున్నారు. సొసైటీలకు కేటాయింపులు జరగడం లేదు. అరకొర కేటాయించిన చోట అధికార పార్టీ నాయకుల అండదండలో ఉన్న వారికి యూరియా దొరికే పరిస్థితి ఉన్నది. ప్రైవేట్ వ్యాపారస్తుల వద్దకెళ్ళి కొందామంటే అధిక ధరలకు విక్రయించడంతోపాటు అవసరం లేనటువంటి మందులను అంటగడుతున్నారు. ఫలితంగా మండలంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. మండలానికి 300 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు కేవలం 84 మెట్రిక్ టన్నులుమాత్రమే కేటాయించడం చూస్తుంటే జిల్లా వ్యవసాయ అధికారులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి రుద్రవరం మండలం రైతుల పట్ల ఎంత వివక్ష చూపుతున్నారో అర్థమవుతుంది. జిల్లాలో ఏ ప్రాంతం కి వెళ్ళినా రైతాంగం యూరియా కొరతతో ఇబ్బంది పడుతుంటే జిల్లా వ్యవసాయయంత్రాంగం మాత్రం అసలు కొరతే లేదని అనటం పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా జిల్లా ,మండల స్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకొని మండలానికి అవసరమైనంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెట్ ను ,అధిక ధరలను అరికట్టాలని, ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతులకు సరిపడా యూరియాను సబ్సిడీకి పంపిణీ చేయాలని కోరారు. అలా జరగని పక్షంలో రైతులంతా ఆందోళనకు సిద్ధమవుతారని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు..

**ఏ ఓ సుమతి,వివరణ....** మండలంలో యూరియా కొరత ఉన్నది..ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకు వెళ్ళాం. రెండు మూడు రోజుల్లో ఎనిమిది గ్రామాల రైతు సేవ కేంద్రాలకు యూరియా వస్తుందని, మిగిలిన గ్రామాలకు కూడా త్వరలోనే తెప్పిస్తామని, ప్రైవేటు వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకుంటామని రైతు సంఘం నాయకులకు వివరించారు.

# శ్రీశైలం జలాశయం కు మళ్లీ వరద

### నిండుకుండలా తలపిస్తున్న శ్రీశైల జలాశయం

### జలాశయం 4 క్రస్ట్ గేట్లు 10 అడుగుల మేర తెరిచిన అధికారులు



**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.....** నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి మళ్లీ వరద ప్రవాహం కొనసాగుతున్నది శ్రీశైలం ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి భారీగా వరద రావడంతో అధికారులు ఈరోజు ఉదయం 4 క్రస్ట్ గేట్లు 10 అడుగుల మేర తెరచి దిగువన ఉన్న నాగార్జునసాగర్ కి నీటిని విడుదల చేశారు. జూరాల నుంచి 99 వేల 185 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 52 వేల 548 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉద ృతి కొనసాగుతుండటంతో శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 1 లక్ష 57 వేల 373 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 1లక్ష 74 వేల 317 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.00 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 204.3520 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది....

## మునిసిపల్ కమీషనర్ నిర్లక్ష్యం- వెల్లాల లలితమ్మ



**ఆదోని టౌన్, ఆగస్ట్12,(సీమరత్నం న్యూస్):** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని కెకె రెస్టారెంట్, శ్రీవేద ఒకేషనల్ కాలేజీ ప్రాంతంలో కల్వర్టు కూలిపోవడంతో వర్షాకాలంలో వరదనీరు ఇళ్లలోకి, మెకానిక్ షాపుల్లోకి చేరి భారీ నష్టం కలుగుతోందని బిజెపి కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాలేజీ, షాపులు మూతపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పలుమార్లు కమీషనర్ క ృష?, మున్సిపల్ ఇంజినీర్లకు సమస్య తెలియజేసినా స్పందించకపోవడంతో, ఎరువుల వ్యాపారి శోమిశెట్టి సుబ్బారావును కలసి సహాయం కోరగా, ఆయన ఎంత ఖర్చు అయినా భరించి కల్వర్టు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించారని లలితమ్మ వివరించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన సుబ్బారావుకు వార్డు ప్రజల తరపున క ృతజ్ఞతలు తెలుపుతూ, బాధ్యత గల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే సమాజానికి తోడ్పడే మంచి వ్యక్తులు ముందుకు రావడం ఆనందకరమని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి వరదల వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను లలితమ్మ కోరారు.

### 2000 చిన్నారులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ



**దొర్నిపాడు ఆగస్టు 12 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ కొత్తపల్లి పరిధిలో గల గ్రామాలు పాఠశాలలో ఉన్నరెండు వేల మంది చిన్నారులకునులిపురుగుల నివారణ మందులు మాత్రలుపంపిణీ చేసినట్లు డాక్టర్ హుస్సేన్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా మంగళవారం డబ్ల్యూ కొత్తపల్లి గ్రామ పరిధిలోఒకటి నుంచి ఐదు సంవత్సరాలలోపు 1000మంది చిన్నారులకు 6 నుండి 9 సంవత్సరాల చిన్నారులు 1100 మంది కి మాత్రలు మందులను వేసినట్లు ఆయన తెలిపారు

నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఆయన అన్నారు చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ నల్లమల బాబయ్య మల్లె జ్యోతి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు.

### ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మహానంది మండలం బొల్లవరం గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో, కుల, మత, పార్టీలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయా శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వినాయక మండపాల ఏర్పాటు నిమజ్జనం, తదితర అంశాలకు సంబంధించి గ్రామ, మండల కమిటీలు ఒక అవగాహనకు వచ్చి ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని, ఇక్కడ పరిష్కారం కానీ వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## వాహన పరిమితికి మించి ప్రయాణికులను చేరవేస్తున్న ఆటో డ్రైవర్లకు మరియు ప్రయాణికులకు కౌన్సిలింగ్.

పల్లె వెలుగు నంద్యాల. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నేడు కోయిలకుంట్ల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి మరియు ప్రొబేషనరీ ఎస్సై అనిల్ మరియు సిబ్బంది కలిసి రోడ్డుపైన ఎటువంటి సేఫ్టీ నియమాలు పట్టించకుండా వాహనంలో అధిక సంఖ్యలో కూలి పనులకు వెళ్లే వారిని ఆపి వారికి ప్రమాదకరంగా ఎక్కువ సంఖ్యలో ఒకే వాహనంలో వెళ్లడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడమైనది. అనంతరం పనిచేసే చోటు పాటించాల్సిన భద్రత గురించి మరియు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మరియు వారు పని కోసం ఇంటి వద్ద నుంచి బయలుదేరినప్పుడు ఇంట్లో ఉండే విలువైన ఆభరణాలు మరియు సొత్తు కు తగిన భద్రత గురించి వారికి అవగాహన కల్పించడమైనది. అత్యవసర సమయాలలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ 112, శక్తి యాప్ గురించి అవగాహన కూడా కల్పించడం జరిగింది.



## విద్యార్థులను దాడి చేసిన పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరాను సస్పెండ్ చేయాలని కోరతూ కళాశాల ఇంటర్ ఆర్జెడి సురేష్ బాబుకు విద్యార్థి సంఘాలు వినతి



కడప ఇన్చార్జ్ ఆగస్టు 12 పల్లె వెలుగు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా విద్యార్థులను దాడి చేశారని సస్పెండ్ చేయాలని కోరతూ మంగళవారం కడప నగరంలో ఇంటర్ విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్జెడి సురేష్ బాబు కు పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి ఎస్. రాజేంద్రప్రసాద్,పిఎస్ యు జిల్లా కన్వీనర్ డి.గోపిలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులను ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదుని సాకుతో లెక్చరర్ సాయిరాం రెడ్డి సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా విద్యార్థులను తమ ఛాంబర్ లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొత్తం వీడియో కూడా వైరల్ అయి 12 రోజులు కావస్తున్నా,విచారణ కానీ చర్యలు తీసుకోలేదని,ఇలాంటి ఘటనలు జరగకుండా పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా మరియు లెక్చరర్ సాయిరామ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్,పండు,మహేష్, వెంకటేష్,రమణ, అల్లాబకాష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వి.రాఘవాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.


### రైతులు అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి డి .ఆర్. సి.ఎడిఏ యస్.అశోక్ రెడ్డి పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి. యమ్.ఏ.ఓ.మారెడ్డి వెంకట క్రిష్టారెడ్డి



ముద్దనూరు ఆగస్టు 12 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని వి.రాఘవాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో డి ఆర్ సి ఎడి ఏ యస్.అశోక్ రెడ్డి గారు పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎడి ఏ యస్ అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో విరివిగా పాల్గొని పథకాల గురించి అవగాహన పొందాలి అన్నారు.ప్రతి రైతు విత్తనాలు సాగు చేసేటప్పుడు ట్రయికోడెర్మా విరిడీ తో విత్తన శుద్ధి చేసుకోవాలి అన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన అన్ని పంటలను రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు.అలాగే ప్రధానమంత్రి పసల్ బీమాకు సంబంధించి రైతులు ప్రీమియం డబ్బులు చెల్లించాలి అన్నారు.సకాలంలో ప్రతి రైతు పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.తదుపరి గ్రామంలో పకృతి వ్యవసాయ పద్దతుల గురించి వివరించారు.రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి అన్ని పథకాల గురించి అవగాహన పొందాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రెడ్డి భాష, కన్నా,మరియు ఆత్మ బిటియం,ఏటీఎం, పకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన నంద్యాల నాయి బ్రాహ్మణులు..!





### -సెలూన్లకు ఉచిత విద్యుత్ పై నాయి బ్రాహ్మణుల హర్షం..!

నంద్యాల ప్రతినిధి. ఆగస్టు 12. (పల్లె వెలుగు) నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యంగా సెలూన్ షాపులకు అందిస్తోన్న ఉచిత విద్యుత్ ను 200 యూనిట్లకు కూటమి ప్రభుత్వం పెంచిన క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన నంద్యాల నాయీ బ్రాహ్మణ సోదరులు. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా తమ అభినందనలు తెలిపేందుకు నంద్యాల పట్టణంలోని 28వ వార్డు, 36వ వార్డు నందు నాయీ బ్రాహ్మణ సోదరులు నిర్వహించిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నాయీ బ్రాహ్మణ సోదరులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందరరేగా నంద్యాల 17వ వార్డు విశ్వనగర్ టిడిపి ఇన్చార్జి ఎం.రామ మద్దయ్య,మారుతి టిడిపి ఇన్చార్జి,ఊడుమాల్పురం సుబ్బరాయుడు ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన నాయి బ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్ 150 నుండి 200 యూనిట్లకు పెంపుదల చేస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని వారు అన్నారు. నాయి బ్రాహ్మణ కళాకారులకు సంబంధించి డోలు, సన్నాయి, శృతి సంబంధించిన పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం సర్కులర్ విడుదల చేయడం మరియు దేవాలయాలలో పాలకమండలి సభ్యులుగా నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. మంత్రి ఎన్ఎండి ఫరుక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కట్టుబడి ఉందని, నాయీ బ్రహ్మణ సోదరుల కష్టాలు ఎరిగి, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ను పెంచిన ముఖ్యమంత్రికి వారి తరపున అభినందనలు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే దేవాలయాల్లో కేశఖండన చేసే నాయి బ్రాహ్మణుల జీతాలను రూ. 25 వేలకు పెంచామని, నేడు రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు వెంటాడుతున్న ప్రభుత్వంపై రూ.100 కోట్ల అదనపు భారం పడుతున్నప్పటికీ నాయీ బ్రాహ్మణ సోదరులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, సూపర్ సిక్స్ తో పాటు అన్ని పథకాలను 100 శాతం అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సుబ్రమణ్యం ఎఈ, జిల్లెల్ల రామ పుల్లయ్య టౌన్ ప్రెసిడెంట్,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శీనయ్య,మద్రాస్ నాగయ్య,చిందుకూరు శ్రీనివాసులు,పెద్ద రామపుల్లయ్య,కొత్తపల్లి తిరుపతయ్య, మల్లికార్జున,రవికుమార్,మాయలూరి వెంకట్,భాస్కర్,చంటి సుబ్బరాయుడు,నూనెపల్లి సుబ్బరామయ్య, సునీల్,వెంకటేష్, కిషోర్,నాగేంద్ర,సాయి,మరియు టిడిపి కార్యకర్తలు సుశాంత్, శ్రీనివాసులు,సుబ్బయ్య,సుబ్బు,శ్రవణ్ మరియు నాయి బ్రాహ్మణ సోదరులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



## పోలీసులను పావుల్లా వాడుకోవడం దుర్మార్గం

### - ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా




ప్రొద్దుటూరు ఆగస్టు 12 పల్లె వెలుగు మన రాష్ట్రంలో ఏ పార్టీ గెలిచినా తమ వ్యక్తిత్వ కక్ష సాధింపులకు, వయక్తిత్వ ప్రయోజనాల కోసం పోలీసులను పావుల్లా వాడుకోవడం దుర్మార్గమని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా ఆవేదన వ్యక్తం చేసారు. ఈ రోజు జరిగిన జడ్పీటీసీ ఎన్నికలు ఒక ఉదాహరణ అని తెలియచేసారు. నాయకులను గృహ నిర్బంధం చేసి అరెస్టు చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఓట్లు కూడా వేయనీయకుండా ప్రజలను అడ్డుకొని భయభ్రాంతులకు గురిచేసిన పోలీసులు ఎవరి ఒత్తిడి వల్ల చేస్తున్నారనేది ప్రజలు గమనించాలన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ఉందా అనే ప్రశ్నకు సమాధానం కోసం వెతుక్కునే పరిస్థితి లో ఈ రోజు మనమున్నాం. వ్యవస్థలు పార్టీలతో ప్రభుత్వాలతో నాయకులతో సంభందం లేకుండా పక్షపాత ధోరణి లేకుండా స్వతంత్రంగా పని చేసినప్పుడే ప్రజాస్వామ్యం బ్రతుకుతుంది మరియు ప్రజల్లో నమ్మకం కలుగుతుంది.

దేశ స్థాయిలో దొంగ ఓట్లతో గెలుస్తున్నారు మరో వైపు అధికార దుర్వినియోగం చేస్తూ పోలీసులను వాడుకొని ఒక భయంకర వాతావరం సృష్టిస్తున్నారు2004 నుండి 2014 వరకు పది సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లతో గెలవాలి అని అనుకోని ఉంటే 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చేదా అని ప్రశ్నించారు. మన దేశం కేవలం పేరుకు మాత్రమే ప్రజాస్వామ్యం దేశం, ఆచరణలో నియంత పాలనను తలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలు ఓటు వేశామని సంతృప్తి పడుతున్నారు కానీ ఎన్నికల ఫలితం ఓట్లు దొంగతనం చేసే వారి ఆఫీసుల్లో నిర?యిస్తున్నారనే విషయం ప్రజలు గమనించాలి.

## రైతులకు సబ్సిడీ ద్వారా డ్రోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు ఆగస్టు 12 పల్లె వెలుగు చెన్నమరాజు పల్లె గ్రామం నందు రైతులకు సబ్సిడీ ద్వారా డ్రోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని,పెట్టుబడులు తగ్గించుకుంటేనే లాభాలు పెరుగుతాయని వ్యవసాయ అధికారుల సలహాల మేరకు ఎరువులు,విత్తనాలు,క్రిమిసంహారక మందులు వాడాలని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ ,లింగాపురం %సూ+=% బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ,%సూణ% అనిత ,%సూూ% వరహరి ,సర్పంచ్ రాజువారి ఆదిలక్షుమ్మ ,నాయకులు,గ్రామ రైతులు,ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్ సేఫ్టీ పై అవగాహన మరియు ఆటోలకు ప్రత్యేకమైన ట్రాఫిక్ పి ఎస్ నంబర్ కేటాయింపు.

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా .



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా నంద్యాల పట్టణంలోని ఆటో డ్రైవర్లను మున్సిపల్ టౌన్ హాల్ నందు సమావేశపరిచి రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించడంతోపాటు ఆటోలకు ప్రత్యేకమైన ట్రాఫిక్ పి ఎస్ నంబర్ ను కేటాయించడం జరుగుతుందని, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎ ఎస్ పి మంద.జావళి ఆలోన్స్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో నంద్యాల పట్టణంలో తిరిగే ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారు ఆటోలకు ప్రత్యేకమైన పోలీస్ నెంబర్ ను ఇవ్వడం జరుగుతుంది. దీని ముఖ్య ఉద్దేశం ప్రయాణీకులు ఆటో-రిక్షా వివరాలను సులభంగా గుర్తుంచుకోవడం మరియు వాహనాలకు చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉన్నాయో లేదో ధ్రువీకరించడం, ఆటో డ్రైవర్లలో జవాబుదారీతనాన్ని మెరుగైన వాహన పర్యవేక్షణకు ఉపయోగపడుతుంది. ఏదైనా నేరం జరిగిన వెంటనే సులువుగా కనిపెట్టేందుకు ఈ పద్ధతి ఎంతగానో ఉపయోగపడుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు మరియు భవిష్యత్తులో ట్రాఫిక్ పి ఎస్ లో నమోదు కాని వాహనాలకు నంబర్లను కేటాయించేందుకు సులభమౌతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా, ఆటో డ్రైవర్లకు మోటారు వాహనాల (ఎం వి) చట్టం యొక్క నియమాలు మరియు నిబంధనల గురించి అవగాహన కల్పిస్తారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు భారీ జరిమానాలతో సహా కఠినమైన జరిమానాల గురించి కూడా వారికి హెచ్చరికలు అందిస్తారు. ఈ కార్యక్రమం నంద్యాల పోలీసులు రోడ్డు భద్రతను పెంపొందించడం మరియు పట్టణంలో క్రమశిక్షణతో కూడిన ట్రాఫిక్ వాతావరణాన్ని పెంపొందించడం వైపు తీసుకున్న చురుకైన చర్యను సూచిస్తుంది.

# టీడీపీ పార్టీకి జెండా మోసిన కార్యకర్త గుడ్ బాయ్..!

**- పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అన్యాయం జరిగిందంటూ ఆవేదన వ్యక్తం...**

**- టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఆధ్వర్యంలో మండల టీడీపీ నేతలు కార్యకర్తలకు తీవ్ర అన్యాయం...**

**- గ్రామంలో తనకు ప్రధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం...**

**ఆవేదన వ్యక్తం చేసిన టీడీపీ కార్యకర్త కిందింటి లక్ష్మిరెడ్డి...**

(పల్లె వెలుగు న్యూస్) ఆగస్టు 12 పెద్దకడబూరు మండలం :7 మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో దాదాపుగా ఏళ్ల తరబడి ఒకే పార్టీని నమ్ముకొని జండా మోసిన కార్యకర్తకు నిరుత్సాహం కలిగి టిడిపి పార్టీకి గుడ్ బాయ్ చెప్పిన కార్యకర్త కిందింటి లక్ష్మిరెడ్డి... గతంలో దాదాపు కొన్ని సంవత్సరాలుగా వైసిపి పార్టీలో కొనసాగడం జరిగింది. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం చెప్పిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రజల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని అనిపించి టిడిపి తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పార్టీలోకి చేరిన అనంతరం తన్నిదైన శైలిలో పార్టీ కోసం నిరంతరం కృషి చేసి, గ్రామంలో ప్రజలకు సేవ చేయాలనే తపనతో టీడీపీ మండల నాయకుల సమక్షంలో పార్టీలోకి చేరారు. టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామంలో సమస్యలను పరిష్కరించుకోవచ్చునని పార్టీలోకి రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ నియోజకవర్గం నేతలు చేస్తున్న కార్యక్రమాలకు విరక్తిచెంది, కొంతకాలంగా మనసులో నలుగుతూ మనస్థపానికి గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచాడు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకే టీడీపీ నేతలు వెన్నుపోటు పొడుస్తున్నారని పేర్కొన్నారు. ఇంకెందరో మండలంలో దాదాపుగా కూటమి ప్రభుత్వంపై విరుక్తి చెంది, టిడిపి పార్టీని వీడుతున్నట్టు సమాచారం కూడా ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న టిడిపి కార్యకర్తలకు నియోజకవర్గం నేతలు పనిచేయకపోవడం సిగ్గుచేటని, పుట్టుకొడుగుల్లా పుట్టుకొచ్చిన చోటా నాయకులకే పనులు జరిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. కుటమి ప్రభుత్వంలో పనిచేస్తున్న నియోజకవర్గం మరియు మండల నాయకుల పనితీరుకు సొంత పార్టీ కార్యకర్తలు నిరాశ చెందుతున్నరన్నారు. కష్టపడిన పార్టీ కార్యకర్తలే కాక ఇప్పుడిప్పుడే పుట్టుకొచ్చిన కార్యకర్తలకు సమస్తము చేకూర్చి, ఫీల్డ్ అసిస్టెంట్ బుక్కీపర్లు రేషన్ డీలర్లు మరెన్నో పెదవులు వారికి అప్పుజెప్పి కష్టపడిన కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారని ఆయన వాపోయారు. గెలుపే దిశగా ప్రచారంలో జోరుగా టీడీపీ జెండాలు భుజాలపై మోసి, 2024ఎన్నికల సమయంలో ఒంటిపై పసుపు రంగును చుట్టుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయడం జరిగిందని వెల్లడించారు. మంత్రాలయం నియోజకవర్గం బీసీ సామాజిక బోయ సామాజిక వర్గానికి చెందిన రాఘవేంద్ర రెడ్డికి టీడీపీ అధిష్టానం ఇంచార్జిగా ఆయనకు పదవి అప్పగించడం జరిగిందన్నారు. కొందరు మండల నాయకులు సరిగ్గా పనిచేయకపోవడంతో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగిందని, అయినప్పటికీ ఆయనకు అధిష్టానం ఇన్చార్జి పదవిని అప్పగించిన ఆయన కార్యకర్తలకు న్యాయం చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తపరుస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మండలంలో మా లాంటి నమ్ముకున్న కార్యకర్తలు ఇంకేందరు ఉన్నారని తెలిపారు. అలాగే మండల నాయకులు సైతం తానా అంటే తందానా అంటూ చరణం పాటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లిన పనులు కాకపోవడం లేదని,



కష్టపడిన కార్యకర్తకు ఎలాంటి విలువలు ఇవ్వడం లేదని ఇన్చార్చి, ఆయన సోదరుడు మరియు మండల నాయకులపై ఆయన మండి పడ్డారు. సొంత గ్రామంలో ఏవైనా సమస్యల పనులు చేపించుకోవాలంటే, మండల అధికార కూటమి నేతలు అధికారులకు ఫోన్ చేసి మరి అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పార్టీలో ఉంటూ మండలంలోను, గ్రామాలలోను పనిచేస్తున్న కార్యకర్తలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, మరికొద్ది రోజుల్లో పెద్దకడబూరు మండల పరిధిలో చాలా మంది కూటమి కార్యకర్తలు పార్టీని వీడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో కష్టపడి టిడిపి పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా మండల నాయకులు కార్యకర్తలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన ఆవేదన వ్యక్తం పరిచారు...

## భక్తులతో కిటకిటలాడిన నేమకల్లు మురిడి ఆంజనేయస్వామి దేవస్థానాలు



రాయదుర్గం (ఇంచార్జ్ అంజినేయులు) పల్లెవెలుగు ఆగస్టు 12:- రాయదుర్గం తాలూకాలోని బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం మరియు డి హీరేహళ్ మండలం మురిడి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి శ్రావణమాసంలో ప్రతి మంగళవారం శనివారం గుంతకల్లు మండలం కసాపురంలో వెలసిన ఆంజనేయస్వామి దేవస్థానం తో పాటు నేమకల్లు మురడి ఆంజనేయ స్వామి దేవస్థానాలను దర్శించుకోవడం జరుగుతుంది ఈ సందఠరేగా పలువురు భక్తులు మాట్లాడుతూ ఈ మూడు దేవస్థానాలలో ఆంజనేయ స్వామి విగ్రహాలను ఒకేరోజు ఒకే సమయానికి ప్రతిష్టించడం జరిగింది అందువలన ఒకేరోజు ఈ దేవస్థానాలను దర్శించుకుంటే భక్తులు కోరుకున్న కోరికలు తీరుతాయని నమ్మకం ఇందులో భాగంగానే ప్రతి ఏటా శ్రావణమాసంలో మంగళ శనివారాల్లో మన ఆంధ్రప్రదేశ్ ఉందా తెలంగాణ కరా?టక రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు

## ఉపాధ్యాయుల గైర్హాజరు కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన :జిల్లా కలెక్టర్

### భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆకస్మికతనికి



భూపాలపల్లి ఆగస్టు 12 పల్లె వెలుగు ప్రతినిధి: ఉపాధ్యాయుల గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన అశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదటగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని రోగుల హాజరు పట్టిక, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి జరుగుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమైన వ్యాక్సిన్లు,ఇతర మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం ప్రక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన అశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం,పొంతన లేని సమాధానాలు చెప్పడంపై అసహనం వ్యక్తం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కారణం లేకుండా గైర్హాజరు కావడం,కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లకు తాళాలు వేసి ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి యొక్క లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని బాగా చదవాలని సూచించారు.విద్యార్థి లక్ష్య సాధనకు 10వ తరగతి మొదటి మెట్టు అని ప్రతి విద్యార్థి బాగా చదవాలని,మంచి మార్కులు సాధించాలని సూచించారు.వంటగదిని పరిశీలించి భోజనం ఏవిధంగా ఉందో పరిశీలించారు.స్టోర్ రూమ్ లో సానులు భద్రపరచడానికి అవసరమైన ర్యాక్ లు అందిస్తామని తెలిపారు.పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు.విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఎంహెచ్ఓ శ్రీదేవి,తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపిఓ నాగరాజు,ఆర్.ఐ రామస్వామి,హాస్టల్ వార్డెన్ సమ్మయ్య,డాక్టర్లు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి

## బీసీ రిజర్వేషన్లు సాధించాలి




రంగారెడ్డి రాజేంద్రనగర్ పల్లె (వెలుగు ప్రతినిధి): సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి ఎం కురుమయ్య గారి అధ్యక్షతన అందుకు ఐక్య పోరాటాలే శరణ్యం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు దేశంలో బీసీలు 63% ఉన్నప్పటికీ కొన్ని రాజకీయ పార్టీలు వారి రాజకీయ లబ్ధి కోసం మహనీయులు రాసిన రాజ్యాంగం ఆధారంగా జ్యోతిరావు పూలే.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రకారం కాకుండా %ఎయిజూ% ఈ దేశంలో రాష్ట్రంలో పూర్తి సర్వేలు చేయకుండా నవ మాత్రం సర్వేలు చేసి ఉన్నది ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కొంతవరకు సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర?యించడం మంచి పరిణామం, దాంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలన్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలి కాంగ్రెస్ ప్రభుత్వం. టిఆర్ఎస్ పార్టీ బీసీల పట్ల మౌనంగా వివరించడం దుర్మార్గం వారి వైఖరి పట్ల ఏ ఆలోచనలో ఉందో వెంటనే చెప్పాలి. బిజెపి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదింపజేస్తూ ఆర్డినెన్స్ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా పెండింగ్లో పెట్టడం బీసీలకు. అన్యాయం అని అన్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్రంలో గెలిచినటువంటి ఎంపీలు బీసీల పట్ల తమ వైఖరి తెలపాలి పార్లమెంటులో క్వశ్చన్ చేస్తూ ఆమోదం తెలిపే విధంగా కృషి చేయాలి దేశ ప్రధాని బీసీ అని చెప్పుకుంటున్నటువంటి బిజెపి బీసీల పట్ల వివక్ష చూపించడం దుర్మార్గం అనేక రాజకీయ పార్టీలో ఉంటున్నటువంటి బీసీ నాయకులు అంత ఆలోచించాలి. బిజెపి వైఖరి బీసీ జాబితాలో ఉన్నావ్ ముస్లిం మైనార్టీలను తొలగించాలని అనడం దుర్మార్గం భారత రాజ్యాంగం ప్రకారం నిర?యించబడ్డ ఆధారంగా ముస్లింలు ఉన్న బీసీల వారి హక్కులు వారికి కావాలి బీసీల వాటా వచ్చేంతవరకు పోరాటాలు చేయాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ నిరసన రాస్తారోకో కాటేదాన్ చౌరస్తాలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను రాష్ట్రపతి ఆమోదించి పార్లమెంటులో వెంటనే చట్టం చేయాలి అని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మెడలు వంచి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ తరుణంలో 42% బీసీ రిజర్వేషన్లు అమలు కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జిఎం కుర్మయ్య. భాస్కర్. బి వెంకటయ్య. వీరితోపాటు పార్టీ ఆంజనేయులు. రాములు.ప్రవీణ్ .సచిన్. దత్తు .శశికాంత్. గోపాల్. పాపిరెడ్డి. శ్రీశైలం సభ్యులు. కార్మికులు. ప్రజలు 50 మందితో రాస్తారోకో నిర్వహించి ధర్నాలో పాల్గొన్నారు

## అటవీ సంరక్షణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి :జిల్లా కలెక్టర్





భూపాలపల్లి ఆగస్టు 12 పల్లె వెలుగు ప్రతినిధి: అటవీ సంరక్షణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అటవీ సంరక్షణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ, అటవీ, పోలీసు, ఆర్ అండ్ బి, పర్యాటక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ సంపద, వన్యప్రాణి సంరక్షణ,ఆక్రమణల నివారణ, ఎకో టూరిజం అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు.ముఖ్యంగా ఇసుక రవాణా కారణంగా అటవీ ప్రాంతానికి కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణకు అడవులు పునరుద్ధరణ కార్యక్రమాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వన్యప్రాణులు, అటవీ ప్రాంతాలు మన భవిష్యత్ సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నవీన్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పర్యాటక శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 12 పల్లె వెలుగు ప్రతినిధి: రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని, మనకు భారీ విస్తీరా?ల్లో అటవీ ప్రాంతాలు అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున ఆ వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రి కొండా సురేఖ తో కలిసి ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలి.అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి సంయుక్త సర్వే చేపట్టాలి. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలి.అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. అందుకు సీఎంఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలి.అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలి.అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి. అటవీ శాఖలో అధికారుల కొరతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలి.అటవీ శాఖలో ప్రమోషన్లు, ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలి. శాఖలో ఉత్తమ పని తీరు కనబరిచే వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలి. ఈ సమావేశంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఎలక్షన్ కమిషన్ మోడీ షా కనుసన్నాలో పనిచేస్తుంది

భూపాలపల్లి ఆగస్టు 12 పల్లె వెలుగు ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి మెంబర్ చల్లూరి మధు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎలక్షన్ పై అనేక అనుమానాలు ఉన్నాయని మీడియా సమావేశం పెట్టి విషయాలను చెప్పారు.కరా?టక రాష్ట్రంలోని మహాదేవ్ అనే నియోజకవర్గం లో 40 మందితో 6 నెలలు రాహుల్ గాంధీ యొక్క టీం వర్క్ చేసింది అక్కడ ఎన్ని దొంగ ఓట్లు ఉన్నాయి ఎంతమంది ఓటర్లు ఉన్నారు.అని తెలుసుకున్నారు లక్ష దొంగ ఓట్లను వారు గుర్తించారు.ఓకే ఇంటి నెంబర్లు కనీసం ఒకే ఒక బీజేపీ కార్యకర్త ఉండగా పదివేల ఓట్లను అక్కడ సృష్టించారు.అని బిజెపి పార్టీ మోడీని అమిత్ షా ను విమర్శించారు.ఇలాంటి ఘటనలు జరుగుతున్న భారత ఎలక్షన్ కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు మోడీ అమిత్ షా కనుషన్నాలో ఎలక్షన్ కమిషన్ నడుస్తుందని వారు అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించాలి ఎలక్షన్ కమిషన్ కానీ 74 సంవత్సరాల వయసు వారికి ఫామ్ 6 కొత్త ఓటు హక్కు ఎలక్షన్ కమిషన్ కల్పించాలి 74 సంవత్సరాల వయసు వారికి ఫామ్ 6 ద్వారా కొత్త ఓటు హక్కు కల్పించడం ఏంటి అని రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషనర్ ను నిలదీశారు.కరా?టక రాష్ట్రంలో ఒక్క మహాదేవ్ అనే నియోజకవర్గంలో 36000 వేల ఫేక్ ఓట్లు సృష్టించారు.భారతదేశం మొత్తంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్ని దొంగ ఓట్లను బిజెపి పార్టీ సృష్టించిందో విషయం స్పష్టంగా అర్థమవుతుంది అని వారు అన్నారు.రాహుల్ గాంధీ కుటుంబం భారతదేశానికి సేవ చేయడానికి ఉంది వారి కుటుంబంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు.అయినా దేశం కోసం సేవ చేయడానికి వారు ఏ రోజు కూడా వెనుక ఆడలేదు అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్,దాట్ల శ్రీనివాస్,అప్పం కిషన్,అంబాల శ్రీనివాస్,ముంజల రవీందర్ గౌడ్,జెంబోజ్ పద్మ,ఉడుత మహేందర్,బౌత్ విజయ్ కుమార్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన వైద్య అధికారులు



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 12 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మోట్లపల్లి గ్రామం అలాగే దుబ్యాల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆదేశానుసారం డాక్టర్ యాస్మిని మోట్లపల్లి , డాక్టర్ సరళ దుబ్యాల లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినారు. ఈ శిబిరాలలో డాక్టర్ మాట్లాడుతూ సీజన్ వ్యాధులు వర్షాలు అధికంగా పడటం వల్ల ఏర్పడే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా ,వాంతులు విరోచనాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి డ్రై డే పాటించాలని, ఎవరికైనా జ్వరాలు వచ్చినట్టయితే మా వైద్య సిబ్బందికి తెలియజేయాలని ప్రజలకు సూచనలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మోట్లపల్లిలో 57 మందికి వైద్య పరీక్షలు చేసి ఒకరికి రక్త నమూనా తీసి ల్యాబ్ కు పంపినారు. అదేవిధంగా దుబ్యాల గ్రామంలో 45 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ , హెల్త్ అసిస్టెంట్స్ బిక్షపతి, ఏఎన్ఎమ్స్ పర్వీన్ భాను, సులోచన ఆశాలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఇట్లు : వైద్యాధికారిణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొగుళ్ల పెల్లి**

## సీఎంఆర్ ఆఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం

### కాయితి కిషోర్ రెడ్డి

వెల్దండ ఆగస్టు 12 పల్లె వెలుగు దినపత్రిక ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) పథకం ఆర్థిక స్థోమతలేని అట్టడుగు వర్గాల నిరుపేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కాయితి కిషోర్ రెడ్డి అన్నారు. పెద్దాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం మేరకు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది మ ృతి చెందిన ధ్యాప కొండల్ రెడ్డి కుటుంబానికి విడుదలైన 36000 రూ,ల సిఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులు సాత్విక్ రెడ్డికి బుధవారం కిషోర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్థిక,అసమానతలతో కార్పొరేట్ వైద్యానికి దూరమైన పేద కుటుంబాల ప్రజలకు కొండత అండగా నిలబడి అత్యధికంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,మాజీ ఉప సర్పంచులు కొప్పు ఎర్రయ్య, నెంట రాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, నాయకులు నర్సిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,సురేష్,అంజి,రాజిరెడ్డి,మధు,ఆదర్శ్,సాయి పవర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు,బ్యాడ్జి పంపిణీ

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు , బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు - దారమోని గణేష్.



కల్వకుర్తి ఆగస్టు 12 పల్లె వెలుగు దినపత్రిక ,కల్వకుర్తి మండలంలోని పంజుగుల ప్రాథమికోనత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దారమోని గణేష్ మిత్రుడు ఆస్ట్రేలియా దేశంలో స్థిరపడిన ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జై వర్ధన్ రెడ్డి అనే ప్రవాస భారతీయుడు సహకారంతో పంజుగుల గ్రామంలో చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు,బ్యాడ్జి ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ధారమోని గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థులకు తనకు తోచిన సహకారాన్ని గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నానని ఇప్పటికీ దాతల సహాయంతో సుమారు 6 లక్షలకు పైగా ఖర్చుతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా క ృషి చేశానని ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి పల్లెల నుండి గ్రామాల నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావంతోనే పంజుగుల్ గ్రామంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్య అందించే విధంగా సహకరిస్తుంటారని, ఈరోజు పాఠశాల విద్యార్థులకు టై ,బెల్టు ,బాడ్జిని అందించడం కొరకు సహకరించిన కొప్పుల జై వర్ధన్ రెడ్డి గారికి హ ృదయపూర్వక ధన్యవాదాలు గ్రామ ప్రజల తరపున,విద్యార్థిని తల్లిదండ్రుల తరపున దారమోని గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్ గారు, గ్రామపంచాయతీ కార్యదర్శి గుత్తి క ృష?, పాఠశాల ఉపాధ్యాయ బ ృందం రామేశ్వరయ్య ,ఆంజనేయులు, శివకుమార్, వైదూర్య, మురళి, గ్రామ యువకులు బాలరాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన..







**అన్ని సంఘాలతో కలిసి నడిస్తేనే న్యాయం..**
**మన డిమాండ్ల సాధనకు రాజకీయ జెఏసి..**
**మేధావులు, మన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం..**
**స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..**
**ముదిరాజ్ ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది..**
**బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చేలా ముఖ్యమంత్రి రేవంత్ ను ఒప్పిద్దాం...**
**నీలం మధు ముదిరాజ్..**
**టిఎంపిఎస్ ఆవిరావ్ సభ గ్రాండ్ సక్సెస్...**
**రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన ముదిరాజులు..**

**టిఎంపిఎస్ లోగో ఆవిష్కరించిన నీలం..**
**ఎర్ర సత్యం ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..**
**25 మంది పీహెచ్డీ స్కాలర్స్ కి ఘన సత్కారం..**

హైదరాబాద్ ఆగస్టు 12 పల్లె వెలుగు ప్రతినిధి: అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ మేడ్చల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిరావ్ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన పీహెచ్డీ పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.మత్స్యకారుల దిర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని ఈ సంస్థకు తన సంపూర? మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు.

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీల ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం క ృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు క ృషి చేస్తున్నాడని కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు క ృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం,వివిధ జిల్లాల మత్స్యశాఖ అధ్యక్షులు,రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది ముదిరాజులు, తదితరులు పాల్గొన్నారు..









## పెద్దమ్మ తల్లి కి కుంకుమార్చన చేసే అధికారం హిందువులకు లేదా

### అక్రమ అరెస్టులు దురదృష్టకరం

### రేవంత్ రెడ్డి పాలనలో హిందువులకు స్వేఛ లేదు:- నాగర్ కర్నూల్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు



పల్లె వెలుగు దినపత్రిక హైదరాబాద్ లోని బంజారా హిల్స్ పెద్దమ్మ తల్లి గుడి దగ్గర కుంకుమార్చనకు హిందూ సంఘాల పిలుపు మేరకు అమ్రాబాద్ నుండి బయలుదేరుతారని సమాచారంతో ముందస్తుగా బిజెపి నాయకులను అరెస్టులు చేసి అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ అరెస్టులకు నిరసిస్తూ బిజెపి నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మ తల్లి గుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగింది , ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురద ృష్టకరమణి భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేఛ లేదని ఆలయ కూల్చివేతకు పాల్పడిన అధికారుల పైన చర్యలు తీసుకోకుండా బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి గుడుల పైన దాడులు కూల్చివేతలు విపరీతంగా పెరిగాయని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి వెంటనే పెద్దమ్మతల్లి దేవాలయాన్ని నిర్మించి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రతిష్ట చేయాలని లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేసి హిందువులను చైతన్యం చేసి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే తమ ఓటు ద్వారా గద్య దించుతారని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గారు అమ్రాబాద్ మండల ప్రధాన కార్యదర్శి జబ్బు క ృష? యాదవ్ గారు మండల కార్యదర్శి భోగరాజు శంకర్ గారు రాసముల సాయి గారు కంచర్ల అజయ్ గారు లను అరెస్ట్ చేయడం జరిగింది

## ద్విచక్ర వాహనాలను దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసిన మొగుళ్ళపల్లి పోలీస్ శాఖ

### సీఐ మల్లేష్ యాదవ్ ఎస్సై బి, అశోక్

మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 12 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలంలో పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పరిచి ద్విచక్ర వాహనాలను దొంగలించిన వ్యక్తిని హాజరు పరిచినారు అనంతరము సీఐ మల్లేష్ యాదవ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నాగరాజు తండ్రి అశోక్ నడి కూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన వ్యక్తి ప్రస్తుతం హనుమకొండలో ఉంటున్నాడు ఇతను గతంలో కూడా నేర చరిత్ర గల వ్యక్తి ఇతను గతంలో కూడా జైలుకు వెళ్లడం జరిగింది. విచారణ చేయగా మొగుళ్ళపల్లి మండలం పిడిసిల్ల గ్రామంలో పార్కింగ్ చేసిన బైకులు హ్యాండిల్ లాక్ ను విరగొట్టి బైక్ దొంగలించడు బైకులు దొంగలించిన వ్యక్తిని లోతుగా విచారించగా పరకాల మండలం నాగారం గ్రామంలో కూడా దొంగతనం చేసినట్టు అలాగే హనుమకొండ డబ్బాల దగ్గర కూడా బైకులు దొంగలించినట్టు తెలియ వచ్చింది ప్రస్తుతం అతని దగ్గర రెండు బైకులు రికవర్ చేసినాము ఎస్ఐ అశోక్ అలాగే సిబ్బంది బాధ్యతయుతంగా పని చేసినారు అలాగే కానిస్టేబుల్ విజయ్ ని సత్కరించారు



## ఆనాడు నిజాం పాలనలో, ఈరోజు కాంగ్రెస్ పాలనలో జాతీయ జెండా ఎత్తాలన్నా, పూజలు చేసుకోవాలన్నా ఆంక్షలు!




ఇన్నాళ్ళూ.. హిందువుల గుళ్ళను పడగొట్టిన, పూజలు అడ్డుకున్న మతోన్మాదులకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు వాళ్ళ లక్ష్యాన్ని భుజాన ఎత్తుకుంది. తెలంగాణ అంతటా పెద్దమ్మకి పెద్దబోనం ఎక్కిస్తుంటే, బంజారా హిల్స్ పెద్దమ్మ గుడి కూల్చేసిందు రేవంత్ రెడ్డి.అమ్మవారి విగ్రహాన్ని దొంగతనం చేసిరు, బోనాలు పగలగొట్టిరు, హిందువులను చిత్రవధ చేసిరు..తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కాపాడుకునేందుకు బిజెపి, హిందూ సమాజం ఓ యుద్ధమే చేసింది, విజయం సాధించింది.అయినా కళ్ళు సల్లారని కాంగ్రెస్ ఇప్పుడు అక్కడ పూజలను అడ్డుకుంటోంది .బంజారా హిల్స్ పెద్దమ్మ గుడి లో నిర్వహించనున్న కుంకుమార్చన కార్యక్రమానికి బయలుదేరి, తదనంతరం త్రివర? పతాకాలతో భారీగా తిరంగా ర్యాలీలో పాల్గొనదలచిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారిని అకారణంగా, అక్రమంగా గ ృహనిర్బంధం చేసిన కాంగ్రెస్ సర్కార్ నిరంకుశ, నియంత ృత్వ చర్యను బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది వెల్దండ బీజేపీ నాయకులని ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న వెల్దండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి చిమ్మల శ్రీనివాసరెడ్డి మోహన్ రెడ్డి విష? గౌడ్ శివప్రసాద్ వెంకటేష్ అనిల్ కుమార్ వెంకటేష్ కంఠం పెద్దయ్య వెంకటేష్ సైదుల్ ముదిరాజ్ జై బిజెపి

## లంచంతీసుకుంటుడగా పట్టుకున్న ఏసిబి అధికారులు.

మంచిర్యాల బ్యూరో ఆగస్టు 12, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం %ాణజ% గడియారం శ్రీనివాస్ మంచిర్యాల లో లంచం తీసుకుండగా పట్టుకున్న %ూజదీ% అధికారులు. ఉద్యోగ విరమణ పొందిన %జనూ% తోట వే%శీ%కటేశ్వర్లు నుండి 6వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న %ూజదీ% అధికారులు. విచారణ జరుగుతుంది. ఇంకా పోలీసుల నుండి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నా..

### గట్టు వామన్ రావు కేసులో అసలు దోషులకు శిక్ష పడాలి

### సీబీఐ విచారణలో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర బయటపడాలి

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




హైదరాబాద్ ఆగస్టు 12 పల్లె వెలుగు ప్రతినిధి: గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు. ఇది న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. మంథనిలో నడిరోడ్డుపై అడ్వకేట్ వామన్ రావు దంపతులు హత్యకు గురైతే అప్పటీ బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. నిష్పక్షపాతంగా విచారణ చేయకుండా అసలు దోషులను కాపాడిందన్నారు. కుమారుడు, కోడలిని కోల్పోయిన ఆ వ ృద్ధ తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సిన అప్పటి ప్రభుత్వ పెద్దలు.. విచారణను తప్పుదోవ పట్టించి అసలు హంతకులను కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ప్రజా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కోరినా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. చివరకూ న్యాయమే గెలుస్తుందన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

మంచిర్యాల బ్యూరో ఆగస్టు 12, పల్లె వెలుగు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గ ృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, కవ్వాల్ లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తో కలిసి సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివ ృద్ధి చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట చేసేవారు శుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిషా?తులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు

విధుల పట్ల సమయపాలన పాటించాలని, బడి వయసు గల పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాహుల్ గాంధీ గారి అరెస్ట్ అక్రమం కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



కల్వకుర్తి ఆగస్టు 12 పల్లె వెలుగు దినపత్రిక ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే అరెస్టులు.. ఈ అరెస్టులను చూస్తే బీజేపీ ప్రభుత్వానికి భయం పట్టుకున్నట్లుగా అనిపిస్తోంది.. రాహుల్ గాంధీ వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రశ్నలా?.. సమాధానం దొరకకుండా చేసిన కుట్రలా ?...ఓటు దొంగలకు బీజేపీ అవకాశం ఇస్తుంటే, ఈసీ దానికి మద్దతు ఇస్తోంది.. ఎన్నికల సంఘం సమాధానం చెప్పకుండా ప్రశ్నలు వేస్తుంటే ప్రజాస్వామం ప్రమాదంలో పడినట్లే..

## కీసర మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల బోధనోపకరణాల ప్రదర్శన మేళా విజయవంతం



ఆగస్టు 12 పల్లె వెలుగు దినపత్రిక . జిల్లా విద్యాధికారి శ్రీమతి విజయ కుమారి గారి ఆదేశాల మేరకు ఎంఇఓ జమదగ్ని ఆధ్వర్యంలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, రవిచంద్ర శేఖర్ ల సహకారంతో ఈరోజు ప్రాథమిక పాఠశాల చీర్యాల్ లో మండలం లోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి వచ్చిన టీ ఎల్ ఎం లను ప్రదర్శించి అవి విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగించాలో వివరిస్తూ వాటి ద్వారా ఏ ఏ బోధన సామర్థ్యం సాధించవచ్చునో ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏం ఈ ఓ జమదగ్ని మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని భోదనోపకరణలతో బోధించడం అనేది ఒక కళ అని ఆ కళ ఉన్న వారే ఉపాధ్యాయులుగా రాణిస్తారని అన్నారు. మన కీసర మండలం నుండి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకువచ్చి మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరారు. స్థానిక చీర్యాల పాఠశాల విద్యార్థులు భోదనోపకరణాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. మేళా కు జ్యూరీ మెంబర్ గా విజయకుమార స్వామి, టీ ఎల్ ఎం మేళాలో %ఖూా ఎవీ% సుధాకర్ రెడ్డి,%ాఖీూ ఎవీ% లు శ్రీనివాస్, సత్తిరెడ్డి, జగన్ మోహన్, భాను రేఖ, ఆర్ పి లు రవీందర్ రెడ్డి, యాదగిరి, అశోక్, సతీష్, జంగయ్య, అనురాధ, అవినాష్, వివిధ పాఠశాలల హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు.



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

మంచిర్యాల బ్యూరో ఆగస్టు 12, పల్లె వెలుగు గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గిరిజనుల సమస్యలపై జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డి.సి.పి. ఎ.భాస్కర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే లతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం 2005 కంటే ముందు నుండి పోడు భూములు సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించి జీవనాధారం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది గిరిజనులు ప్రస్తుత కాలంలో అటవీ భూమిని ఆక్రమించి పోడు వ్యవసాయ సాగు చేస్తూ పట్టాలు అడగడం జరుగుతుందని, షెడ్యూల్డ్ తెగలకు కల్పించిన హక్కుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, చేపట్టవలసిన చర్యలపై అటవీశాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. అర్హులైన గిరిజనులకు అటవీ భూములలో వెదురు సాగు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, సాగుకు అవసరమైన మొక్కలు, కూలీల ఖర్చులు ప్రభుత్వం అందించి పంటను విక్రయించుకునేందుకు ఆయా సంస్థలతో ఒప్పందాలు చేయించి గిరిజనులు ఆర్థికంగా అభివ ృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు మెలకువలు అందించి, కూలీల ఖర్చులు, మొక్కలు, సాగునీటిని అందించి పంట దిగుబడిని విక్రయించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 5 శాతం ఉద్యానవన పంటల సాగు జరుగుతుందని, జిల్లాలోని దేవునిపల్లి గ్రామంలో 150 హెక్టార్ల విస్తీర?ంలో గిరిజనులతో మల్బరీ సాగు చేయించడం జరుగుతుందని తెలిపారు. మల్బరీ సాగు సంవత్సరం నుండి సంవత్సరన్నర కాలంలో దిగుబడి వస్తుందని, గిరిజనులు సమన్వయంతో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని, పంట సాగులో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపామని అన్నారు. పంట ఉత్పత్తి విక్రయించుకునేందుకు గిరిజన కార్పొరేషన్ ద్వారా కనీస మద్దతు ధర నిర?యించడం జరుగుతుందని, గిరిజనుల కోసం గోదాం, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కోటపల్లి, వేమనపల్లిలలో మల్బరీ సాగులో ఉత్పత్తి తో పాటు దారం తయారు చేసేందుకు గిరిజన రైతులకు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మండల అధ్యక్షుడు కోళ్ల బాలరాజ్ యాదవ్. శ్రద్ధ గ్రూప్ ఆఫ్ కాలేజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతోభారీగా ర్యాలీ

ఆగస్ట్ 12 పల్లె వెలుగు దినపత్రిక కీసర మండల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు కోల బాల్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు.శ్రద్ధ గ్రూప్స్ ఆఫ్ కాలేజ్ కీసర యాజమాన్యం మరియు సుమారు 300 పైచిలుకు విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో 100 మీటర్ల తిరంగా జండాతో కీసర మండల కేంద్రంలోని పురవీధుల్లో దేశభక్తి గీతాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్., ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు, మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకటరెడ్డి , జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్, బోడ శ్రీనివాసరావు, మెట్టు క ృష? యాదవ్, తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ గాలి సంపత్ యాదవ్, మండల కన్వీనర్ కొల్మూరి నాగేష్ ముదిరాజ్, కొలిచెలిమి క ృష?, పొట్ట జంగయ్య, ఏలూరు సత్యనారాయణ, గోసుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు నల్ల వెంకటరెడ్డి, అబ్బ బోయిన నాగరాజ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు శాలిని, దేశం రమేష్ గౌడ. వివిధ గ్రామాల నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు, శక్తి కేంద్రం ప్రముఖులు, బూత్ అధ్యక్షులు. కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు గ్రామాల ప్రజలు పోలీసు వారి సూచనలు జాగ్రత్తగా పాటించాలి**

**ఏటూరు నాగారం ఏ.ఎస్పి శివం ఉపాధ్యాయ.**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 12 ( పల్లె వెలుగు ) ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు మరియు వరదలు సంభవించే అవకాశం ఉందని, ఇటీవలి వాతావరణ సూచనల ద ృష్ట్యా, ఏటూరునాగారం పోలీసులు రాబోయే 4 రోజులు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, మరియు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏటూరు నాగారం ఏ. ఏ.ఎస్పి. శివం ఉపాధ్యాయ ప్రజలను కోరారు.

**ముఖ్య సలహా పాయింట్లు:** అనవసర ప్రయాణాన్ని నివారించండి: నివాసితులు అనవసరమైన ప్రయాణాలను నివారించాలని సూచించారు, ముఖ్యంగా వరదలకు గురయ్యే ప్రాంతాలలో. ఇంటి లోపల ఉండడం మీ భద్రతను నిర్ధారించడంలో సహాయపడుతుంది. మరియు అత్యవసర సేవలు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అనుమతిస్తుంది.సమాచారంతో ఉండాలని కోరారు: స్థానిక వార్తా ఛానెల్‌లు, అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లు వాతావరణ యాప్‌ల వంటి విశ్వసనీయ మూలాల ద్వారా, తాజా వాతావరణ నివేదికలు మరియు వరద హెచ్చరికలతో అప్‌డేట్‌గా ఉండాలని కోరారు.అత్యవసర సంసిద్ధతతో ఆహారం, నీరు, మందులు, మరియు ముఖ్యమైన పత్రాలు వంటి ముఖ్యమైన సామాగ్రి సురక్షితమైన అందుబాటులో ఉండే ప్రదేశంలో ఉన్నాయని నిర్ధారించుకోండి. సమీప ఎమర్జెన్సీ షెల్టర్‌లు మరియు తరలింపు మార్గాలతో మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవాలని, కమ్యూనిటీ విజిలెన్స్ తో పొరుగువారి కోసం, ముఖ్యంగా వ ృద్ధులు, పిల్లలు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్నవారి కోసం చూడండి. అవసరమైతే సహాయం ఏదైనా అత్యవసర పరిస్థితిని వెంటనే అధికారులకు నివేదించండి. వరదలు ఉన్న రోడ్లు లేదా తక్కువ స్థాయి వంతెనలను దాటడానికి ప్రయత్నించవద్దు. చేపల వేటకు వెళ్ళవద్దు.వరదనీటి లోతు వేగం మోసపూరితంగా ప్రమాదకరంగా ఉండవచ్చు.ఏటూరునాగారం పోలీసులు, అధికారులు అత్యవసర సేవలతో కలిసి పరిస్థితిని పర్యవేక్షించడానికి, సకాలంలో సహాయం అందించడానికి పని చేస్తున్నారు. మా సంఘం యొక్క భద్రత శ్రేయస్సును నిర్ధారించడంలో మీ సహకారం అప్రమత్తత చాలా



కీలకం.ఏదైనా అత్యవసర పరిస్థితుల కోసం, దయచేసి స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించండి,లేదా ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్ 100కి డయల్ చేయండి. సురక్షితంగా అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏ. ఎస్పి శివం ఉపాధ్యాయ ఐ.పి.ఎస్.ప్రజలను కోరారు.

# గంజాయి రవాణా కేసులో ఖమ్మం కోర్టు సంచలన తీర్పు



ములుగు జిల్లా బ్యూరో,: ఆగస్టు 12 (పల్లె వెలుగు గంజాయి రవాణా కేసులో ఖమ్మం కోర్టు మంగళవారం సంచలన తీర్పునిచ్చింది. గంజాయిని తరలిస్తూ పట్టుబడిన ఇద్దరు నిందితులను దోషులుగా నిర్ధారిస్తూ వారిక 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయాల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. ఉమాదేవి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జల్సాలకు అలవాటు పడి, అక్రమార్జన కోసం గద్వాలకు చెందిన మల్లేష్ అలియాస్ నాయక్, కోరుట్లకు చెందిన గడ్డం భువన్ అలియాస్ యెరుగుంట్ల రవితేజ, రంగారెడ్డి జిల్లా దుండిగల్ ప్రాంతానికి చెందిన ఇషాక్ అనే వ్యక్తులు 2021 ఏప్రిల్ 28వ తేదీన గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డారు. తూర్పుగోదావరి జిల్లా మోతుగూడెం నుండి కారులో రూ. 30 లక్షల విలువ చేసే 200 కేజీల గంజాయిని ఆయా ముగ్గురు వ్యక్తులు అక్రమంగా రవాణా చేస్తూ ఖమ్మం సమీపంలోకి చేరుకున్నారు. అయితే వి. వెంకటపాలెం వద్ద పోలీస్ చెక్ పోస్టు ఉందని గుర్తించిన వ్యక్తులు వేగంతో కారు నడుపుకుంటూ ప్రయాణికులతో కూడిన ఆటోను బలంగా ఢీ కొట్టడంతో ఆటోతోపాటు కారు కూడా బోల్తా పడ్డాయి. ప్రమాద ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంలో మ ృతి చెందిన ఆటో ప్రయాణికుడిని మార్చురీకి, గాయపడిన వారిని ఆసుపత్రి తరలించారు. అనంతరం కారును నిశితంగా పరిశీలించగా అందులో 200 కేజీల 100 గంజాయి ప్యాకెట్లు పోలీసులకు లభ్యమయ్యాయి. ఈ సమయంలో కారులో గల మల్లేష్, గడ్డం భువన్ అనే వ్యక్తులు పట్టుబడగా, ఇషాక్ పరారయ్యాడు. ఘటనపై నిందితులపై రఘునాథపాలెం పోలీసులు క్రైం నెం. 87/2021 ద్వారా ఐపీసీ 304(ఏ), 338, 337, ఎన్ డీ పీఎస్ చట్టం 1985లోని 8(సి) ఆర్/ డబ్ల్యూ 20(బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేశారు. అనంతరం ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాల పరిశీలన, వాద, ప్రతివాదనల అనంతరం నిందితులను దోషులుగా న్యాయమూర్తి నిర్ధారించారు. ముగ్గురిలో ఇషాక్ అనే నిందితుడు పరారీలో ఉండగా, మల్లేష్, భువన్ లకు ఇరవై సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 2.00 లక్షల చొప్పున జరిమాన విధిస్తూ జస్టిస్ ఉమాదేవి తీర్పును వెలువరించారు. కేసులో ప్రాసిక్యూషన్ కు సహకరించిన విచారణ అధికారులు అప్పటి సీఐ పి. సత్యనారాయణ రెడ్డి, ప్రస్తుత ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్, జె. శరత్ కుమార్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ జి.రవి కిషోర్, సాంబశివ రావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్, హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ. ఆయూబ్ లను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ సందర్భంగా అభినందించారు.

# నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు.







**వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో.**

కేసముద్రం, ఆగస్టు 12(పల్లె వెలుగు:నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కేసముద్రం మండల కేంద్రంలో విస్త ృతంగా పర్యటించారు. రైతులకు నాణ్యత లేని కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఓలం బస్వరాజం ఎరువుల షాపులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల స్టాక్ వివరాల రిజిస్టర్ ను, ఆన్ లైన్ ద్వారా కేటాయించిన స్టాక్ వివరాలు, ఎరువుల తేదీ తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. ప్రస్తుత సీజన్ కు అనుగుణంగా రైతులకు ఎరువులు, విత్తనాలు అందించాలని, క ృత్రిమ కొరత స ృష్టించకూడదని సంబంధిత డీలర్లను ఆదేశించారు. ఆన్ లైన్ ద్వారా మాత్రమే రైతుల వివరాలు సేకరించి ఎరువులను, విత్తనాలను విక్రయించాలని, విక్రయించిన ఎరువులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. షాపు ముందు ఎరువుల స్టాక్ వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, క్షేత్ర స్థాయిలో సంబంధిత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించాలని, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు సీజనల్ అనుగుణంగా అందించే వైద్య కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. కేసముద్రం మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివ ృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్, అంతర్గత పనులు పూర్తి చేయాలని సూచించారు. పట్టణ అభివ ృద్ధికి ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని ముందుకు సాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ వివేక్, ఎంపీఓ హరిప్రసాద్, మండల వ్యవసాయాధికారి వెంకన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

**అత్యవసరం అయితేనే బయటికి రండి.**

**చేపల వేటకు, ఫోటో సెల్ఫీలు, వీడియో రీల్స్ కొరకు చెరువులు, కుంటల వద్దకు వెళ్ళవద్దు.**

**క్షేత స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలి.**

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.**

**గ్రామాల్లో టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయండి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 12 ( పల్లె వెలుగు) తెలంగాణకు వచ్చే 4 రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కానెారేన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు చా తప్పకుండ పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యత లను సజావుగా నిర్వర్తించాలన్నారు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు కాజ్ వే ల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్త లు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారుశితిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకుతరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల పట్ల జాగ్రత్త గా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు. పొంగి పోర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని.వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ శాఖ అధికారులు తమ పరిధిలో గల సిబ్బంది తో వెంటనే సమావేశం పెట్టుకొని తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. వర్షాకాలం ద ృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ,



వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధ ృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.



# రైల్వే స్టేషన్ లలో పోలీసుల ముందస్తు తనిఖీలు.



కేసముద్రం, ఆగస్టు 12(పల్లె వెలుగుమహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసముద్రం పట్టణం, ఇంటికన్నె లోని రద్దీ ప్రదేశాలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. ఈ తనిఖీల్లో బాంబు స్క్వాడ్ బ ృందం, స్పెషల్ పార్టీ, కేసముద్రం ప్రొబేషనరీ ఎస్ఐ నరేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణలో 13 నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు.

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 12, (పల్లె వెలుగు తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల ఆగస్టు 13 నుంచి 16 వరకు వరుసగా మూడు రోజులు పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నల్గొండ, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షాలు బలంగా కురిసే అవకాశం ఉంది.

**హైదరాబాద్ వాతావరణం:** గ్రేటర్ హైదరాబాద్‌లో ఆకాశం మేఘావ ృతంగా ఉంది. ఈ రోజు సాయంత్రం లేదా రాత్రి సమయంలో కొన్ని ప్రాంతాల్లో 3 నుంచి 6 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసే అవకాశం ఉంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, ఉరుములు, మెరుపులు పడే అవకాశమూ ఉంది. ఆగస్టు 12 నుంచి 16 వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ, అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే బయటకు వెళ్లకూడదని వాతావరణ శాఖ సలహా ఇచ్చింది.

# ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి.

**కేసముద్రం లయన్స్ క్లబ్ నూతన భవన ప్రారంభోత్సవం.**

**నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి**



కేసముద్రం, ఆగస్టు 12పల్లె వెలుగు : ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు చురుకుగా పాల్గొనాలని, ప్రజల అవసరాలు గుర్తించి, వాటి పరిష్కారానికి క ృషి చేయడం క్లబ్ అసలైన ధ్యేయమని లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి అన్నారు. కేసముద్రంలో నూతనంగా నిర్మించిన లయన్స్ భవన్ ను ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం 21వ కమిటీ ప్రమాణ స్వీకార వేడుకను నిర్వహించారు. ఈ సందరరేగా కేసముద్రం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రెండోసారి మామిడి అశోక్, కార్యదర్శిగా డా.బానోతు మోహన్ నాయక్, కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్ తో పాటు కమిటీ బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సామాజిక సేవలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఇక్కడి క్లబ్ సొంత భవనాన్ని నిర్మించుకోవడం సభ్యుల ఐక్యత, సేవా గుణానికి నిదర్శనమన్నారు. ఇక్కడ భవనాన్ని నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం లయన్స్ భవన్ కోసం స్థల దాతలు, సహకారం అందించిన డాక్టర్ కటకం చంద్రశేఖర్, చిర్ర యాకాంతం గౌడ్, మామిడి అశోక్, మారం సమ్మిరెడ్డి, చిన్నాల కట్టయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.హరికిషన్ రెడ్డి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. కె.రాజేందర్ రెడ్డి, జిఎంటి మెంబర్స్ శారద, రేవూరి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ప్రకాశం, డాక్టర్ పాలడుగు కిరణ్ కుమార్, జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, రీజనల్ చైర్మన్ సుభాష్, అనుముల వెంకటేశ్వర్లు, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.చంద్రశేఖర్, ప్రోగ్రామ్ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్, కో-చైర్మన్ చందా గోపీ, కరివేదుల క ృషా?రెడ్డి, రావుల నవీన్ రెడ్డి, లక్కాకుల సత్యనారాయణ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## నేషనల్ లైబ్రేరియన్స్ డే నిర్వహణ



కేసముద్రం, ఆగస్ట్ 12పల్లె వెలుగు: విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల సంక్షేమ ఉన్నత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హర్షిత అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని టిజీటిడబ్ల్యూయుఆర్ జె సి గర్ల్స్ పాఠశాలలో నేషనల్ లైబ్రేరియన్స్ డే నిర్వహించారు. విద్యార్థులకు లైబ్రరీలోని పుస్తక పఠనం, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్షిత, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, లైబ్రేరియన్ లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బస్టాండ్ లో మరుగుదొడ్లకు తాళాలు..

**- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**
**- ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి**
**ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య**



**ములుగు జిల్లా బ్యూరో,ఆగస్టు 12( పల్లె వెలుగు) ):** ములుగు జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేపడుతున్న క్రమంలో మరుగుదొడ్లకు తాళాలు వేయడం వల్ల ప్రయాణికులు మూత్రశాలలకు వెళ్ళాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ కూలగొట్టిన 15 రోజులుగా పనిచేస్తున్న మూత్రశాలలకు ఎందుకు ఆర్టీసీ అధికారులు తళాలు వేసి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. బస్సు ఎక్కే ప్రయాణికులు బస్టాండ్ కూల్చిన ప్రదేశంలోనే చాలా మంది బస్సులకోసం వేచి చూస్తున్నారని,అలాగే బస్టాండ్ ఎదురుగా గల పోలీస్ స్టేషన్ దగ్గరే ప్రయాణికులు బస్సులు దిగుతున్నారని అలాంటిది ఆర్టీసీ లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం మాట అటుంచితే..కనీసం త్రాగునీరు,మూత్రశాలలు కూడా అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు.దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దీనిపై తక్షణం స్పందించి కూల్చిన బస్టాండ్ ఆవరణలో ఉన్న మూత్రశాలలను వెంటనే తెరిపించాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య డిమాండ్ చేసారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేళ కుట్ర భగ్నం.. డీఆర్‌డీఓలో పట్టుబడ్డ పాక్ గూఢచారి

భారత రక్షణ రంగానికి సంబంధించిన అత్యంత కీలకమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నాడన్న ఆరోపణలతో ఒక వ్యక్తిని రాజస్థాన్ సీఐడీ (సెక్యూరిటీ) ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జైసల్మేర్‌లోని చందన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఉన్న డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) గెస్ట్ హౌస్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న మహేంద్ర ప్రసాద్ (32) ఈ గూఢచర్యానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. దేశ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక ప్రాంతంలోనే ఇలాంటి ఘటన జరగడం తీవ్ర కలకలం రేపింది. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లా, పల్యున్ గ్రామానికి చెందిన మహేంద్ర ప్రసాద్, డీఆర్‌డీఓ గెస్ట్ హౌస్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. 0ంత

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై పిడుగు



**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 12 ( పల్లె వెలుగు))** మంగపేట మండల కేంద్రం కోమటిపల్లి క్రాస్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పైన ఉన్న ఎలివేషన్ గోడ పై రాత్రి 7.30 ప్రాంతంలో ఉరుములతో కూడిన పిడుగుపడి పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ఘటనలో కార్యాలయం కింద గదులలో కిరాయికి ఉన్న రెండు కుటుంబాలకు చెందిన విద్యుత్ గృహోపకరణాలు పూర్తిగా ధ్వంసం కాగా పెద్ద శబ్దంతో గదుల్లోని విద్యుత్ మీటర్లు కాలిపోయాయి. ఈ తరుణంలో ఆ కుటుంబాలకు త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఉదయం నుంచి కురుస్తున్న వర్షం రాత్రి 7.30 గంటల సమయంలో కుండపోతగా కురవడంతో పాటు ఉరుములు మెరుపులతో ఈదురుగాలులు వీచాయి. దీంతో పెద్ద శబ్దంతో కార్యాలయం పైన ఎలివేషన్ అంచును తాకుతూ పిడుగు పడినట్లు సమీపంలోని స్థానిక ప్రజలు తెలిపారు.

# పల్లె రోడ్ల అభివృద్ధి



వైసీపీ హయాంలో నిర్వహణ కూడా కరువై ఛిద్రమైపోయిన పల్లె రహదారులకు మంచికాలం నడుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారులకు ప్రాధాన్యత ఇచ్చి రూ.222 కోట్లతో మరమ్మతులు, అభివృద్ధి చేయగా..తాజాగా మరిన్ని ఆర్‌అండ్‌బీ రహదారుల అభివృద్ధికి రూ.38.25 కోట్లను విడుదల చేసింది. నాబార్డు, స్టేట్ గవర్నమెంటు ఫండ్స్‌తో మంజూరైన ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయి.

**రూ.18.95 కోట్ల నాబార్డు నిధులతో..** జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రూ.18.95 కోట్ల నాబార్డు నిధులతో 64 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేయనున్నారు. కుప్పంలో 3, పలమనేరులో 2, చిత్తూరు, జీడీనెల్లూరు, నగరి, పూతలపట్టు, పుంగనూరు నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున పనులు మంజూరయ్యాయి.ఫచిత్తూరు- తిరుత్తణి రోడ్డు నుంచి చిత్తూరు-వేలూరు రోడ్డు వయా చీలాపల్లె 11.72 కి.మీ- రూ.2 కోట్లు (చిత్తూరు నియోజకవర్గం)ఫ-కుప్పం- సంగనపల్లె రోడ్డు నుంచి అలుగుమానిపల్లె రోడ్డు 3 కి.మీ- రూ.70 లక్షలు (కుప్పం నియోజకవర్గం)ఫఅడవిబూదుగూరు క్రాస్ నుంచి తమిళనాడు బార్డర్ 4.73 కి.మీ- రూ.1.20 కోట్లు (కుప్పం నియోజకవర్గం)ఫకుప్పం-పొగురుపల్లె రోడ్డు నుంచి గుడుపల్లె రోడ్డు 3 కి.మీ- రూ.70 లక్షలు (కుప్పం నియోజకవర్గం)ఫ రాయలపేట నుంచి మాధవరం రోడ్డు 9.80 కి.మీ- రూ.2.20 కోట్లు (పలమనేరు నియోజకవర్గం)ఫకల్లుపల్లె నుంచి చౌడేపల్లె రోడ్డు 1 కి.మీ- రూ.4.45 కోట్లు (పలమనేరు నియోజకవర్గం)ఫచిత్తూరు- పుత్తూరు రోడ్డు నుంచి కమ్మకండ్రిగ రోడ్డు వయా పుల్లూరు రోడ్డు 10.4 కి.మీ- రూ.2 కోట్లు (జీడీనెల్లూరు నియోజకవర్గం)ఫసీకేటీ రోడ్డు నుంచి పాకాల- దామలచెరువు రోడ్డు వయా అయ్యప్పగారిపల్లె రోడ్డు 9.30 కి.మీ- 2.20 కోట్లు (పూతలపట్టు నియోజకవర్గం)ఫఏపీ రోడ్డు నుంచి ఎంసీఆర్ రోడ్డు వయా ఆరంట్లపల్లె 3.90 కి.మీ- రూ.1.50 కోట్లు (పుంగనూరు నియోజకవర్గం)ఫ నగరి ఆర్ఎస్ నుంచి వెంగన్నకండ్రిగ వయా ముడిపల్లె రోడ్డు 7.60 కి.మీ - రూ.2 కోట్లు(నగరి నియోజకవర్గం).

**రూ.19.40 కోట్ల రాష్ట్రప్రభుత్వ నిధులతో..** రూ.19.40 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 46 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 2 చొప్పున, చిత్తూరు, పూతలపట్టు, నగరి నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున పనులు మంజూరయ్యాయి.ఫగోవిందపల్లె, దండికుప్పం రోడ్డు నుంచి శివరామపురం వరకు రూ.2.10 కోట్లతో 7.2 కి.మీ ఫ కంచనబల్ల-రామకుప్పం, వీర్నమల రోడ్డు వరకు రూ.2.40 కోట్లతో 9.9 కి.మీ ఫ ఎంసీబీ రోడ్డు నుంచి నలగాంపల్లె, కేబీఎన్ కండ్రిగ, తంబుగానిపల్లె, మంగళంపల్లె, 65 వెంకటాపురం, బండివాండ్లవూరు రోడ్డు రూ.1.80 కోట్లతో 5.9 కి.మీఫ పుంగనూరు-శంకరాయలపేట క్రాస్ రోడ్డు నుంచి బైరెడ్డిపల్లె రోడ్డు వరకు రూ.4.50 కోట్లతో 6.3 కి.మీఫ పలమనేరు నుంచి గుడియాత్తం రోడ్డు వరకు రూ.1.80 కోట్లతో 3 కి.మీ ఫ నగరి నుంచి నాగలాపురం రోడ్డు వరకు రూ.4.30 కోట్లతో 8.60 కి.మీ ఫ చిత్తూరు నుంచి గుడియాత్తం రోడ్డు రూ.2.50 కోట్లతో 5 కి.మీ

**ఇప్పటికే రూ.222 కోట్ల కేటాయింపు** కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జిల్లాలోని రహదారుల అభివృద్ధి, మరమ్మతుల కోసం పలు విడతల్లో రూ.222 కోట్లను కేటాయించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.22 కోట్లతో రహదారుల్ని మరమ్మతు (ప్యాచ్ వర్కులు) చేసింది. రూ.6 కోట్లతో చిత్తూరు-గుడియాత్తం రోడ్డు, రూ.2.35 కోట్లతో చిత్తూరు- గుడిపాల రోడ్లను అభివృద్ధి చేసింది.ఉపాధి హామీ నిధుల్లోంచి రూ.90 కోట్లతో సీసీ రోడ్లు, రూ.30 కోట్లతో బీటీ రోడ్లు పూర్తి చేసింది. రూ.4 కోట్లతో చిత్తూరు ఫారెస్టు రోడ్డును అభివృద్ధి చేసింది. రూ.15 కోట్ల ఉపాధి గ్రాంట్లతో పీఆర్ రోడ్లకు టెండర్లు పిలిచారు. రూ.53 కోట్ల ప్రత్యేక నిధులతో కుప్పం నియోజకవర్గంలో 23 రహదారుల అభివృద్ధి చేపట్టగా.. ఇప్పటికే 13 పనులు పూర్తయ్యాయి. వీటికి తాజాగా విడుదలైన రూ.38.35 కోట్లు అదనం.

## భక్తులతో కిటకిటలాడిన నేమకల్లు మురిడి ఆంజనేయస్వామి దేవస్థానాలు





**రాయదుర్గం పల్లె వెలుగు) ఆగస్టు 12:-** రాయదుర్గం తాలూకాలోని బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం మరియు డి హీరేహాళ్ మండలం మురిడి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి శ్రావణమాసంలో ప్రతి మంగళవారం శనివారం గుంతకల్లు మండలం కసాపురంలో వెలసిన ఆంజనేయస్వామి దేవస్థానం తో పాటు నేమకల్లు మురడి ఆంజనేయ స్వామి దేవస్థానాలను దర్శించుకోవడం జరుగుతుంది ఈ సందరరేగా పలువురు భక్తులు మాట్లాడుతూ ఈ మూడు దేవస్థానాలలో ఆంజనేయ స్వామి విగ్రహాలను ఒకేరోజు ఒకే సమయానికి ప్రతిష్ఠించడం జరిగింది అందువలన ఒకేరోజు ఈ దేవస్థానాలను దర్శించుకుంటే భక్తులు కోరుకున్న కోరికలు తీరుతాయని నమ్మకం ఇందులో భాగంగానే ప్రతి ఏటా శ్రావణమాసంలో మంగళ శనివారాల్లో మన ఆంధ్రప్రదేశ్ ఉందా తెలంగాణ కరా?టక రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు

# భూచోళ్లు..!

**టేకులోడు సెజ్‌లో అనసెటిల్డ్ భూములపై కన్ను**
**లేని వారసులను సృష్టించే ప్రయత్నం**
**50 ఎకరాల వరకు అపరిష్కృత భూములు**
**దళారులకు ఇద్దరు అధికారుల సహకారం**



పరిశ్రమల ఏర్పాటు కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన పరిహారాన్ని మాయతో కాజేసేందుకు కొన్ని గుంట నక్కలు కాచుకుకూర్చున్నాయి. ఈక్రమంలోనే అనసెటిల్డ్ భూములపై కన్ను వేశాయి. లేని వారసులను పుట్టించి పరిహారాన్ని ఫలహారం చేసేందుకు సిద్ధమవుతున్నాయి. మండలంలోని టేకులోడు రెవెన్యూ గ్రామంలో పరిశ్రమల ఏర్పాటు కోసం భూసేకరణ జరుగుతోంది. రైతులు సాగు చేసుకుంటున్న 600 ఎకరాల అసైన్డ భూములను సేకరించాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు వారికి పరిహారం అందించి, భూసేకరణ ప్రారంభించింది. అయితే ఈ 600 ఎకరాల్లో 24 మంది రైతులకు సంబంధించి సుమారు 50 ఎకరాలు చాలా కాలంగా అనసెటిల్డ్‌గా (అపరిష్కృతంగా) ఉండిపోయింది.

**అనసెటిల్డ్ భూములపైనే కన్ను** 2014-2019 మధ్య కాలంలో టేకులోడు రెవెన్యూ గ్రామంలో టి-హబ్ కోసం 200 ఎకరాలను రైతుల నుంచి ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. ఆ సమయంలో అనసెటిల్డ్ భూముల విషయంలో అవకతవకలు జరిగినట్లు అధికారులు ధ్రువీకరించారు. గోరంట్ల మండలం రెడ్డిచెరువుపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి ప్రభుత్వం టేకులోడు రెవెన్యూ పొలంలో సర్వే నంబర్ 1-10లో 2.32, సర్వేనంబర్ 1-16లో 2.37 ఎకరాలను అసైన్డ పట్టాగా ఇచ్చింది. అప్పట్లో ఈ భూమిని భూసేకరణలో తీసుకున్నారు. అయితే భూసేకరణ చేపట్టే సమయానికి భూయజమాని, అతని భార్య ఇద్దరు మృతి చెంది ఉన్నారు. వారికి రక్తసంబంధీకులు కూడా ఎవరూ లేకపోవడంతో ఆ భూమి అనసెటిల్డ్ భూమిగా ఉండిపోయింది. దీనిని గుర్తించిన కొందరు దళారులు ఆ భూముకి వారసులుగా నకిలీ వ్యక్తులను తెరపైకి తీసుకువచ్చారు. మృతి చెందిన భూ యజమాని రెండో భార్యగా ఒక మహిళను తెరపైకి తెచ్చారు. అధికారుల సాయంతో అనసెటిల్డ్‌గా ఉన్న ఆ భూమికి ఆ మహిళను వారసురాలుగా ధ్రువీకరింపజేసి ఆమె పేరుతో పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయించారు. అనంతరం ఆమెకు ప్రభుత్వం నుంచి రూ. 30,48,500ల భూపరిహారాన్ని ఖాతాలో పడేటట్లు చేశారు. అలా పడిన మొత్తాన్ని దళారుల ఖాతాల్లోకి జమచేసుకున్నారు. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. అయితే ఇప్పుడు కూడా ఇదే రీతిలో అనసెటిల్డ్ భూముల్లో అవకతవకలకు పాల్పడి కోట్ల రూపాయలను కాజేసేందుకు కొందరు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**50 ఎకరాల వరకు అనసెటిల్డ్ భూమి** టేకులోడులో పరిశ్రమల కోసం సేకరిస్తున్న భూముల్లో సుమారు 50 ఎకరాల వరకు అనసెటిల్డ్ భూమి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ భూములను చాలా కాలం క్రితమే రైతులు ఇతరులకు విక్రయించారు. అయితే అసైన్డ భూములు రిజిస్ట్రేషన కాకపోవడంతో అప్పట్లో భూములు కొన్నవారు నానడాక్యుమెంట్‌లో రాసుకున్నారు. దీంతో భూమి సాగుచేసుకుంటున్నా భూయాజమాన్య హక్కులు పొందలేకపోయారు. అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారాలు కాకపోవడం, అసలైన పట్టాదారుడు లేకపోవడం వంటి కారణాలతో 50 ఎకరాల భూములు సుదీరెకాలంగా అపరిష్కృతంగానే ఉన్నాయి. ఈ భూములపై కన్నేసిన కొందరు అసలైన భూ యజమానుల స్థానంలో నకిలీ వ్యక్తులను తెరపైకి తీసుకువచ్చి భూపరిహారం కాజేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ కీలక వ్యవహారంలో తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే ఇద్దరు అధికారులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. **విచారణ తరువాతే పరిహారం** టేకులోడు గ్రామంలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో నిజమైన భూ యజమానులకే ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. 600 ఎకరాల భూసేకరణలో 50 ఎకరాల వరకు అనసెటిల్డ్‌గా ఉన్నాయి. వాటికి సంబంధించి పూర్తి విచారణ చేపట్టాం. ఎవరు నిజమైన భూయజమాని అనే విషయాలను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తరువాతే పరిహారానికి అమోదం తెలుపుతాం. అనసెటిల్డ్‌గా ఉన్న భూములకు సంబంధించి రైతులు తమ వద్ద ఉన్న రికార్డులను తీసుకువస్తే పరిశీలన జరిపి, వారు నిజమైన భూహక్కుదారులా కాదా అనే విషయాలను నిర్ధారణ చేస్తాం. చేపట్టిన భూసేకరణలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని ఒక్కొక్కటిగా పరిశీలిస్తున్నాం. సమస్యలు లేని 200 ఎకరాలకు ఇప్పటి వరకు పరిహారం అందజేశాం. గతంలోలా అవకతవకలు జరగకుండా పారదర్శకంగా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

## దొంగ ఓట్లు, దొంగ నోట్లతో మోదీ పాలన

కేంద్రంలో దొంగ ఓట్లు, దొంగ నోట్ల ప్రభుత్వాన్ని మోదీ నడిపిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష? విమర్శించారు. అనంతపురంలో ఆ పార్టీ 25వ జిల్లా మహాసభలు మంగళవారం ప్రారంభం కాగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా మీడియాతో మాట్లాడుతూ.. మోదీ 11 ఏళ్ల పాలనలో పేద ప్రజలు ఎవరూ బాగుపడలేదని, పెట్టుబడిదారులు మాత్రమే మరింత అభివృద్ధి చెందుతున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుందని రామకృష? ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు అభివృద్ధి ముసుగులో పెద్దఎత్తున అప్పులు చేస్తున్నారని అన్నారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో మూడురోజులు పాటు ఒంగోలులో సీపీఐ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని రామకృష? వెల్లడిం



## శరణు.. శరణు.. గురురాయా..

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా మంగళవారం మొదటిరోడ్డులోని మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠంలో ఉత్తరారాధన వేడుకలు... అనంతపురం టౌన, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా మంగళవారం మొదటిరోడ్డులోని మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠంలో ఉత్తరారాధన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



స్వామివారి బృందావనానికి వివిధ అభిషేకాలు చేసి, ప్రత్యేకంగా అలంకరించారు. రథంలో స్వామివారి ఉత్సవమూర్తిని ఆశీనులు గావించి, పురవీధుల్లో ఊరేగించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com